

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో

ప్రకటనల కోసం సంప్రదించగలరు

సెల్ : 9182 474 575

www.rajamudranews.com

అక్షర **రాజముద్ర**

ప్రతి అక్షరం - ప్రజల కోసం | తెలుగు దిన పత్రిక

AKSHARA RAJAAMUDHRA | RNI No: TELTEL/2024/86684

**విలేకరులు కావలెను**

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.

సంప్రదించాల్సిన చిరునామా..

సెల్ : 9182 474 575

| మేడ్చల్-మల్కాజ్‌గిరి | శనివారం | 14.02.2026 | సంపుటి : 3 | సంచిక :13 | పేజీలు : 9 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | Saturday | 14.02.2026 | volume : 3 | Issue : 13 | Pages : 9 | Cost : 2/- |

# అత్యధిక మున్సిపల్స్‌లో
# హస్తం పార్టీ హవా

- 64 మున్సిపాలిటీలతో ముందంజ
- 13 మున్సిపాలిటీలను దక్కించుకున్న బిఆర్ఎస్
- 7 కార్పోరేషన్లలో నాలుగింట కాంగ్రెస్ గెలుపు
- నిజామాబాద్, కరీంనగర్‌లో బిజెపి ఆధిక్యం
- కొత్తగూడెంలో సత్తా చాటిన సిపిఐ
- బోణీ కొట్టిన తెలంగాణ జాగృతి

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మొత్తం 116 మున్సిపాలిటీలలోని 2,582 వార్డుల్లో ఫలితాలు వెలువడ్డాయి. వీటిలో 1,347 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. దీంతో 64 మున్సిపాలిటీలను ఆ పార్టీ కైవసం చేసుకుంది. ఇక బీఆర్ఎస్ 717 వార్డుల్లో గెలుపొందింది. దాంతో 13 మున్సిపాలిటీలను ఆ పార్టీ దక్కించుకుంది. బీజేపీ 261 వార్డుల్లో గెలుపొందారు. నారాయణపేట మున్సిపాలిటీని ఆ పార్టీ దక్కించుకుంది. స్వతంత్ర అభ్యర్థులు 256 వార్డుల్లో విజయం సాధించారు. 8 మున్సిపాలిటీల్లో మాత్రం ఏ పార్టీకి పూర్తి స్థాయి మెజార్టీ రాలేదు.



హైదరాబాద్, ఫిబ్రవరి 13 : దీంతో హంగ్ ఏర్పడింది. మహబూబ్‌నగర్ జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ద్వారా తెలంగాణ జాగృతి బోణీ కొట్టింది. అలాగే జగిత్యాలలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి మద్దతుదారులు స్వతంత్ర -మిగతా 2 లో..



## 116 మున్సిపాలిటీల్లో 83 స్థానాలను స్పష్టమైన ఆధిక్యం

**మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ ఢంకా**

**ప్రజల విశ్వాసానాకి ఈ ఫలితాలే నిదర్శనం**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగించిందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. 116 మున్సిపాలిటీల్లో 83 స్థానాలను స్పష్టమైన ఆధిక్యతతో కాంగ్రెస్ గెలిచిందని స్పష్టం చేశారు. ఓట్లు వేసి విజయం వైపు నడిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. హైదరాబాద్ గాంధీ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను విశ్వసించి రాష్ట్ర ప్రజలు గెలిపించారన్నారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 13 : ప్రతిపక్ష పార్టీలు గాలి కబుర్లు, కట్టు కథలు ఎన్ని చెప్పినా ప్రజలు తమవైపే నిలిచారన్నారు. ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్లు ప్రచారం చేశారని ఆగ్రహించారు భట్టి. ప్రజలు అన్ని అంశాలు గమనించారు కాబట్టే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి విజయం అందించారని చెప్పుకొచ్చారు. గెలుపుతో -మిగతా 2 లో..

## ప్రజాభిమానమే విజయానికి కారణం

**అత్యధిక సీట్లు కట్టబెట్టినందుకు కృతజ్ఞతలు**

**ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ స్పందన**

హైదరాబాద్, ఫిబ్రవరి 13 : తెలంగాణ మున్సిపాలిటీ, కార్పొరే షన్ ఎన్నికల ఫలితాలపై ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి స్పందించారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లలో -మిగతా 2 లో..





## 19 శుభముహూర్తం

ఈ నెల 19 నుంచి ఏప్రిల్ 29 వరకు ఉంటాయంటున్న పండితులు



06

## బంగ్లాదేశ్ ఎన్నికలు.. బీఎన్‌పీ విజయం

ప్రజల విశ్వాసానికి చిహ్నం

బంగ్లా ఫలితాలపై మోదీ పోస్ట్



06

## పీఎంఓ కొత్త భవనం 'సేవా తీర్థ్' ప్రారంభం



04

## వడ్డేపల్లి మున్సిపాలిటీ జాగృతి కైవసం

**మున్సిపల్ ఫలితాల్లో కవిత సంచలనం**

**ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కింద పోటీచేసి విజయం**

తెలంగాణలోని మున్సిపాలిటీ ఫలితాల్లో సంచలనం నమోదయ్యింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ఇప్పటికే చాలా మున్సిపాలిటీల ఫలితాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత ఖాతాలో ఒక మున్సిపాలిటీ చేరింది. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేప ల్లి మున్సిపాలిటీని కవిత పార్టీ అయిన తెలంగాణ జాగృతి పార్టీ కైవసం చేసుకుంది.

## 75 శాతం స్థానాల్లో విజయం ఆషామాషీ కాదు

**ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తాం: పిసిసి చీఫ్ మహేష్ కుమార్**

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించడం ద్వారా మరోమారు సత్తా చాటిందని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మెజారిటీ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కాంగ్రెస్ గెలుపొందిన క్రమంలో పార్టీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు. ఈ క్రమంలో శుక్రవారం నిజామాబాద్ పార్టీ ఆఫీసులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.

నిజామాబాద్, ఫిబ్రవరి 13 : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరాయని.. అందుకే మున్సిపల్ ఎన్నికల్లో 75 శాతం స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుందని అన్నారు. మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో గెలిపించిన ప్రజలు మళ్ళీ ఈ ఎన్నికల్లోనూ -మిగతా 2 లో..



## భవిష్యత్‌లో మరింత సమర్థంగా పనిచేస్తాం

- బిఆర్ఎస్‌పై మాట్లాడిన వారి నోళ్లు మూయించాం
- డబ్బు, మద్యంతో విజయం సాధించిన కాంగ్రెస్
- సింగరేణిలో అక్రమాలను బయటపెట్టగలిగాం
- 750 వార్డులతో 30శాతానికి పైగా గెలిచాం
- మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వీరోచితంగా పోరాడాడారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశంసించారు. అధికార పార్టీ సామ, దాన, భేద దండోపాయాలు ప్రయోగించినా ప్రజల మనసును గెలుచుకోలేకపోయింది. స్థానిక సంస్థల ఎన్నికలు సహజంగా అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పారు. బీఆర్ఎస్‌పై ఏదేదో మాట్లాడిన వారి నోళ్లు మూత పడేలా మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారు.



02



**నేటి చికెన్ ధరలు**

| | |
|---|---|
| ఫారం ధర లైవ్ బర్డ్ | 125 (కిలో) |
| రిటైల్ లైవ్ బర్డ్ | 152 (కిలో) |
| డ్రెస్డ్ స్కిన్‌తో | 220 (కిలో) |
| స్కిన్ లెస్ | 251 (కిలో) |

12 గుడ్ల రిటైల్ ధర ₹74

## అక్రమ సరోగసీ రాకెట్

- డాక్టర్ నమ్రతను అరెస్ట్ చేసిన ఈడీ
- సంతానం లేని దంపతులకు శిశువులను అక్రమంగా అమ్మకాలు
- మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు
- ఫిబ్రవరి 26 వరకు నిందితురాలికి జ్యుడీషియల్ రిమాండ్
- గతంలోనూ పలు కేసుల్లో అరెస్టయిన డాక్టర్ నమ్రత

హైదరాబాద్ : హైదరాబాద్‌లో సంచలనం సృష్టించిన అక్రమ సరోగసీ రాకెట్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కీలక చర్యలు చేపట్టింది. ఈ కేసుకు సంబంధించి మనీలాండరింగ్ ఆరోపణలపై డాక్టర్ అదుతూరు నమ్రత అలియాస్ పచ్చిపల్లి -మిగతా 2 లో..



## ఎక్కువ ఓట్లు.. సీట్లు సాధించుకోగలిగాం

**మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి బలపడింది**

**కరీంనగర్, నిజామాబాద్ కైవసం చేసుకుంటున్నాం**

**ఫలితాలపై మీడియాతో రామచంద్రరావు**




హైదరాబాద్, ఫిబ్రవరి 13 : మున్సిపల్ ఎన్నికల్లో భాజపా బలపడింది.. ఎక్కువ సీట్లు, ఓట్లు సాధించామని పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. గణనీయంగా ఓట్లు సాధించామని, పలుచోట్ల సీట్లు గెలిచామని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై రామచందర్ రావు మీడియాతో మాట్లాడారు. ఇప్పటి -మిగతా 2 లో..

## కాంగ్రెస్ ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకత

**మున్సిపల్ ఫలితాలే ఇందుకు నిదర్శనం**

**ఫలితాలపై హరీష్ రావు వ్యాఖ్య**

హైదరాబాద్, ఫిబ్రవరి13 : ముఖ్యమంత్రి, మంత్రులు సహా యావత్ ప్రభుత్వ యంత్రాంగం ఒక్కటై కొట్లాడినా మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపును అడ్డుకోలేకపోయారని పార్టీ నేత హరీష్ రావు అన్నారు. అధికార దుర్వినియోగం, డబ్బు రాజకీయాలు, బెదిరింపులు అన్నింటినీ తట్టుకుని గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థుల -మిగతా 2 లో..



# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా

(మొదటిపేజీ తరువాయి)

అభ్యర్థులుగా బరిలో నిలిచి అత్యధిక స్థానాల్లో విజయం సాధించడం గమనార్హం. ఏడు కార్పొరేషన్ల ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ నాలుగు స్థానాల్లో హవా కొనసాగించింది. నల్గొండ, రామగుండం, మంచిర్యాల కార్పొరేషన్లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మహబూబ్ నగర్ కార్పొరేషన్ కూడా దాదాపుగా హస్తం పార్టీ ఖాతాలో పడే అవకాశం ఉంది. రెండు స్థానాల్లో బీజేపీ.. ఒక స్థానంలో ఇతరులు ఆధిక్యంలో ఉన్నారు. ఇందులో నిజామాబాద్, కరీంనగర్‌లో బిజెపి ఆధిక్యంలో ఉండగా, కొత్తగూడెంకార్పోరేషన్‌లో సిపిఐ ఆధిక్యంలో ఉంది. కార్పొరేషన్లలో బీఆర్ఎస్ ఖాతా తెరవకపోవడం గమనార్హం. ఏడు కార్పొరేషన్ల పరిధిలోని 412 డివిజన్ల నుంచి 2 వేల 225 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. రామగుండం కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ విజయ పతాకం ఎగరవేసింది. రామగుండం కార్పొరేషన్‌లోని మొత్తం 60 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ 38 డివిజన్లలో విజయం సాధించింది. బీఆర్ఎస్ 13 స్థానాలకే పరిమితం అయింది. మంచిర్యాల కార్పొరేషన్‌ను హస్తం పార్టీ కైవసం చేసుకుంది. మంచిర్యాల కార్పొరేషన్ లో మొత్తం 60 డివిజన్లు ఉండగా.. 39 డివిజన్లలో కాంగ్రెస్ ఆధిక్యం కనబర్చింది. 8 స్థానాల్లో బీఆర్ఎస్, 4 సీట్లలో బీజేపీ ఆధిక్యంలో ఉంది.



కరీంనగర్ కార్పొరేషన్?లో బీజేపీ ఆధిక్యం కనబర్చింది. మొత్తం 66 స్థానాల్లో 29 స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు ఆధిక్యంలో ఉండగా, 14 కాంగ్రెస్, 11 ఇతరులు, ఎంఐఎం 5, బీఆర్ఎస్ 7 డివిజన్లలో ఆధిక్యంలో ఉండటం గమనార్హం. కొత్తగూడెం కార్పొరేషన్‌లో కమ్యూనిస్టుల హవా నడిచింది. అయితే హంగ్ మాత్రం తప్పలేదు. కొత్తగూడెంలో 60 డివిజన్లకు గాను సీపీఐకి 22 స్థానాలు, కాంగ్రెస్‌కు 22 స్థానాలు దక్కాయి. మిగతా చోట బీఆర్ఎస్ 8, బీజేపీ, సీపీఎం చెరో స్థానం, స్వతంత్రులు ఆరు చోట్ల గెలిచారు. సీపీఐకి కేటీఆర్ అన్ కండిషనల్ ఆఫర్ ఇచ్చారు. బీజేపీ, కాంగ్రెస్ వైపు వెళ్లకుండా ఉంటే మద్దతిస్తామని.. మేయర్ సీటును కూడా సీపీఐకే ఆయన ఆఫర్ చేయడం విశేషం. బీఆర్ఎస్ ఆఫర్‌తో ఇప్పుడు బంతి సీపీఐ కోర్టులో ఉంది. నల్గొండ కార్పొరేషన్‌ను కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంది. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 48 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అదరగొట్టింది. కాంగ్రెస్ 35 స్థానాల్లో విజయం సాధించింది. బీఆర్ఎస్ 10 స్థానాలు, బీజేపీ 02, స్వతంత్రులు ఒక స్థానంలో విజయం సాధించారు. నిజామాబాద్ కార్పొరేషన్‌లో స్పష్టమైన మెజారిటీ దిశగా బీజేపీ ముందుకెళుతోంది. మొత్తం 60 డివిజన్లకు గాను 30కి పైగా స్థానాల్లో బీజేపీ ఆధిక్యం కనబర్చింది. ఇప్పటికే 12 డివిజన్లలలో బీజేపీ గెలిచింది. మహబూబ్ నగర్ కార్పొరేషన్ 30 డివిజన్లకు కౌంటింగ్ పూర్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ మహబూబ్ నగర్ కార్పొరేషన్‌లో ఆధిక్యం కనబర్చింది. కాంగ్రెస్ పార్టీ 14 డివిజన్లలో గెలిచింది. బీఆర్ఎస్ 8 స్థానాల్లో విజయం సాధించింది. బీజేపీ నాలుగు, ఎంఐఎం ఒక స్థానం కైవసం చేసుకున్నాయి. 31 నుంచి 60 డివిజన్లకు సంబంధించిన కౌంటింగ్ కొనసాగుతుంది.

## ప్రజాభిమానమే విజయానికి కారణం

(మొదటిపేజీ తరువాయి)

అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం లక్షలాది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ ఫలితమని.. పార్టీ పట్ల వారికి ఉన్న అనంతమైన అభిమానానికి నిదర్శనమని కొనియాడారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. భుజాలు కాయలు కాసేలా పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితమని రేవంత్ అన్నారు. రాష్ట్రంలో రెండేళ్ల ప్రజాపాలన, పేద– మధ్య తరగతి ప్రజల సంక్షేమం, ప్రపంచ స్థాయి ప్రణాళికలు, కార్యాచరణతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఈ తీర్పు ద్వారా తమ సంపూర్ణ ఆమోదం తెలిపారని అన్నారు. ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు రేవంత్. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పాలనకు పునరంకితం అవుతామన్నారు. భవిష్యత్‌లో ప్రతి మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్‌ను గొప్పగా అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని చెప్పుకొచ్చారు.

## అధికార ఆగడాలను ఎదుర్కొని బలం చాటాం

**హైదరాబాద్, ఫిబ్రవరి 13 :** రేవంత్‌రెడ్డికి అంత నమ్మకం ఉంటే పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలి. ప్రధాన ప్రతిపక్షంగా మేము సఫలమయ్యాం, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతున్నాం. అందుకే ప్రజల నుంచి మాకు మద్దతు లభిస్తోంది. ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో ఈ ఎన్నికల ద్వారా స్పష్టంగా అర్థమవుతోంది. అధికార పార్టీ 80–90శాతం గెలిస్తేనే గెలుపు అవుతుంది. స్థానిక ఎన్నికలు కాబట్టే స్థానికంగానే ప్రచారం చేశాం. పనితీరు బాగా ఉంటే ప్రజలు ఆదరిస్తారని కేటీఆర్ అన్నారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. అధికారులలు, అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ గెలిచిందే తప్ప నిజమైన విజయం కాదన్నారు. డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంచిందని ఆరోపించారు. ప్రజల మనసు గెలుచుకోవడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. మా విజయంతో కాంగ్రెస్ నాయకుల నోళ్లు మూతపడ్డాయన్నారు. 2,581 మున్సిపల్ వార్డులలో ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ పార్టీ 750 వార్డులు గెలిచింది. ఈ ఎన్నికల్లో కూడా 30 శాతానికి పైగా సీట్లు బీఆర్ఎస్ పార్టీకి వచ్చాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం 40 శాతానికి పైగా ఓటు బ్యాంకు సాధించామని గుర్తు చేశారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఎదుర్కొంటామన్నారు. బీజేపీని నిలువరించేందుకు సింగరేణి ప్రాంతంలో సీపీఐతో కలిసి పోరాడామన్నారు. బీజేపీ, కాంగ్రెస్ సింగరేణి గొంతు కోస్తున్నాయని మండిపడ్డారు. సింగరేణిలో జరిగిన అవినీతిని ఆధారాలతో బయటపెడితే బీజేపీ సీఎం రేవంత్ రెడ్డిని ఎందుకు కాపాడుతుందో తెలియడం లేదన్నారు. సింగరేణిలో జరుగుతున్న అరాచాకాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. సింగరేణిని కాపాడుకునేందుకు బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలన్నారు. హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల ఫలితాలు ఎలా ఉంటాయో వేచి చూడాలన్నారు. రేవంత్ రెడ్డికి గుణ–పాఠం చెప్పే రోజులు త్వరలోనే వస్తాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో సైనికుల్లా పోరాటం చేసిన బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు, సోషల్ మీడియాలో అండగా నిలబడ్డ తమ్ముళ్లకు, చె÷–లలెలకు, ఓటేసిన ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కార్యాచరణ రూపొందిస్తామని కేటీఆర్ తెలిపారు. దాదాపు 700–800 వార్డుల్లో గెలుస్తామని భావించాం. 15 మున్సిపాలిటీల్లో మేం స్పష్టంగా గెలిచాం. మరో 37 మున్సిపాలిటీల్లో మాకు మంచి ఫలితాలు వచ్చి.. హంగ్ పరిస్థితి ఉంది. మా కార్యకర్తలు వీరోచితంగా పోడారు. గద్వాలలో ఒక వార్డులో నాలుగు సార్లు రీకౌంటింగ్ నిర్వహించారు. వర్ధన్నపేటలో పలుమార్లు రీకౌంటింగ్ చేయడంతో అక్కడ మా కార్యకర్తలు ధర్నా చేస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు 2020లో



మున్సిపల్ ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ 122, కాంగ్రెస్ 4, భాజపా, 2, ఎంఐఎం 2 చోట్ల గెలిచాయి. ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 30శాతానికిపైగా వార్డులు గెలిచింది. మొత్తం మీద మంచి ఫలితాలు వచ్చినట్టు భావిస్తున్నాం. కొన్ని చోట్ల కాంగ్రెస్ పార్టీ అధికారులను అడ్డంపెట్టుకుని విజయం సాధించింది.. డబ్బు, మద్యం పంపిణీ చేసి అధికార దుర్వినియోగానికి పాల్పడింది. అధికార పార్టీ ఎన్ని అక్రమలు చేసినా.. ధైర్యంగా బీఆర్ఎస్‌కు ఓటు వేసిన ప్రజలకు ధన్యవాదాలు. సింగరేణి బొగ్గు కుంభకోణం బయటపెట్టిన తర్వాత కేతన్‌పల్లి మున్సిపాలిటీలో సీపీఐ కూడా మాతో కలిసి వచ్చింది. దీంతో అక్కడ విజయం సాధించాం. హంగ్ ఏర్పడిన చోట.. ఛైర్మన్ పీఠాలు కైవసానికి కాంగ్రెస్ అప్పుడే బేరసారాలు, కొనుగోళ్లు మొదలు పెట్టింది. కాంగ్రెస్, భాజపా రెండూ కుమ్మక్కయ్యాయి. సింగరేణిలో జరుగుతున్న అరాచకాలకు అడ్డుకట్ట వేయాలంటే సీపీఐ మాతో కలిసి రావాలి. కాంగ్రెస్, భాజపాను ఎండగట్టేందుకు కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐకి మద్దతిస్తాం. సీపీఐ నేత కూనంనేని సాంబశివరావుకు ఫోన్ చేసి ఇదే విషయం చెప్పా. కాంగ్రెస్, భాజపాను ఎదుర్కొనే శక్తి బీఆర్ఎస్‌కు మాత్రమే ఉందని, కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని ప్రజలు భావిస్తున్నారు. భవిష్యత్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కార్యాచరణ రూపొందిస్తాం. కలిసొచ్చే తటస్థులను కలుపుకొని పోయేందుకు సిద్ధంగా ఉన్నాం అన్నారు.

## ప్రభుత్వంపై విశ్వాసం నింపిన ఫలితాలు

(మొదటిపేజీ తరువాయి)

గెలిపించారని..మంత్రులు, నేతలు, కార్యకర్తల కృషితో 75 శాతం మున్సిపల్ ఎన్నికల్లో గెలిచామని అన్నారు. ప్రతిపక్షం ఎన్ని విమర్శలు, వెటకారాలు మాట్లాడిన ప్రజలు కాంగ్రెస్‌ని ఆదరించారని అన్నారు. బిజెపి, బిఆరెస్, ఇంకా అన్నీ పార్టీలు కలిసి కనీసం 25 శాతం కూడా గెలవలేదని ఎద్దేవా చేశారు మహేష్ కుమార్ గౌడ్. నిజామాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లో మత విద్వేషాలు రెచ్చగొట్టి బిజెపి, ఎంఐఎం పార్టీలు లబ్దిపొందాయని అన్నారు.సీఎం రేవంత్, మంత్రులు కలిసి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలిస్తున్నామని అన్నారు. సన్నబియ్యం, ఉచిత బస్సు, కరెంట్ ప్రజలకు అందుతున్నాయని..వచ్చే జీహెచ్ఎంసి ఎన్నికల్లోనూ గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో జరిగే ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో కూడా గెలుస్తాంమని అన్నారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలిచి రెండో సారి అధికారంలోకి వస్తామని..నిజామాబాద్ కార్పొరేషన్ లో 28 సీట్లు గెలుస్తామని ఆశించాం.. కానీ అలా జరగలేదని అన్నారు. ఎన్నికల్లో ఎంఐఎంకి దూరంగా ఉన్నామని.. అభివృద్ధి కోసం ఏదయినా కఠిన నిర్ణయం తీసుకుంటామని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు



## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ ఢంకా

(మొదటిపేజీ తరువాయి)

తమపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. 16 మున్సిపాలిటీల్లో 83 స్థానాలను కాంగ్రెస్ గెలిచిందని.. స్వతంత్ర అభ్యర్థులు సైతం కాంగ్రెస్ వైపే వస్తున్నారని చెప్పారు. హస్తం పార్టీకే వారంతా మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. సంపూర్ణ సమాచారం ప్రకారం 90 నుంచి 94 స్థానాలు గెలువబోతున్నట్లు జోస్యం చెప్పారు. రెండు, మూడు దశాబ్దాల్లో భారీ మెజారిటీ రావడం ఇదే మొదటిసారని చెప్పుకొచ్చారు. 5 కార్పొరేషన్లలోనూ గెలిచామని.. రెండు కార్పొరేషన్లలో హంగ్ ఏర్పడిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవుపలికారు. మీడియాలో కనపడేందుకు మాత్రమే బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేసిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌పై నమ్మకంతో మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పుకొచ్చారు. ఎన్నికలు ఏవైనా విజయం కాంగ్రెస్‌దేనని మరోసారి రుజువైందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వ పనితీరుకు ఈ ఫలితాలే నిదర్శనమని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పుకొచ్చారు. తమ పాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. ఇది కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమష్టి విజయమన్నారు. ప్రతిపక్షాల విమర్శలను ప్రజలు పట్టించుకోవడం లేదని చెప్పుకొచ్చారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ ప్రజలు ఇదే తీర్పును ఇవ్వబోతున్నారని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అత్యధిక మున్సిపల్ స్థానాలను కాంగ్రెస్ గెలుచుకుందని తెలిపారు. కొల్లాపూర్ మున్సిపాలిటీలో 19 స్థానాలకు 16 స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుందని మంత్రి జూపల్లి పేర్కొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి బలపడింది

(మొదటిపేజీ తరువాయి)

వరకు వెలువడిన ఫలితాల్లో 250 వార్డుల్లో గెలిచాం. సింగిల్ లార్జెస్ట్ పార్టీగా 6 మున్సిపాలిటీల్లో భాజపా నిలిచింది. కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్లు కైవసం చేసుకో బోతున్నాం. నారాయణపేట, ఆదిలాబాద్, రాయికల్‌లో మా పార్టీ అభ్యర్థులే ఛైర్మన్లు అవుతారు. ఎక్స్ అఫిషియో, స్వతంత్రుల మద్దతుతో ఛైర్మన్ పదవులు దక్కించుకుంటాం అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు భాజపా ఆశించిన మేరకే ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఫలితాలు ఆశాజనకంగా రాలేదు. మొత్తం వార్డులు, డివిజన్లు కలిపి 350 సీట్లు గెలుస్తున్నాం. త్రిముఖ పోరులో భాజపాకు కొంత నష్టం వాటిల్లింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో ఒక డివిజన్, అశ్వారావుపేటలో ఒక వార్డు గెలిచాం. కాంగ్రెస్‌కు అనుకున్న ఫలితాలు రాలేదు.. అనేక చోట్ల హాంగ్ వచ్చింది. తెలంగాణ ప్రజలు మంచి తీర్పు ఇచ్చారు. భాజపాను ఓడించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లీస్ కలిసి పని చేశాయి. అందుకే బీఆర్ఎస్ ఇన్ని సీట్లు గెలవగలిగింది. హాంగ్ వచ్చిన చోట భాజపా ఎవ్వరికీ మద్దతు ఇవ్వదు. హైదరాబాద్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పట్టణ ప్రాంతాల్లో భాజపా బలంగా ఉంది. తెలంగాణ ప్రజలు భాజపాను విశ్వసిస్తున్నారు. కచ్చితంగా అధికారంలోకి వస్తాం. మేం ఎవ్వరికీ మద్దతు ఇవ్వం. కానీ మాకు ఎవరైనా మద్దతు ఇస్తామంటే తీసుకుంటాం అని రామచందర్‌రావు తెలిపారు. భవిష్యత్ ఎన్నికల్లో మరింతగా ఉత్సాహంతో పనిచేస్తామని అన్నారు.



## మంత్రి పదవివ్వకపోతే సీఎంనవుతా..

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

**చౌటుప్పల్ :** 'రాబోయే రోజుల్లో మీ ఆశీర్వాదంతో నాకు మంచి పదవి వస్తుంది.. మంత్రి పదవి రాకపోతే డైరెక్టుగా ముఖ్యమంత్రి అవుదాం' అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పురపాలిక ఎన్నికల్లో 20 వార్డుల్లో 13 వార్డులను గెల్చుకున్న సందర్భంగా శుక్రవారం రాత్రి కాంగ్రెస్, సీపీఐ కార్యకర్తలు నిర్వహించిన విజయోత్సవంలో ఆయన ప్రసంగించారు. 'ఇచ్చిన మాటకు కట్టుబడి మంత్రి పదవి ఇవ్వండి. ఇంకా వేచి చూస్తా. నేను పదవి గురించి బాధపడడం లేదు. మంత్రిని చేయకపోతే నా లక్ష్యం సీఎం కావడమే. మళ్లీ మాట్లాడేది లేదు.' అని స్పష్టం చేశారు. 'మీరు మునుగోడును చూసుకోండి.. తెలంగాణను నేను చూసుకుంటా' అని ప్రజలను కోరారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, కాంగ్రెస్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌ఛార్జి పబ్బు రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకత

(మొదటిపేజీ తరువాయి)

విజయం కాంగ్రెస్ అప్రజాస్వామిక పాలనకు చెంపపెట్టు అని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దాదాపు 700 పైగా వార్డుల్లో బీఆర్ఎస్ గెలుపు సాధించడం యాదృచ్ఛికం కాదన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వంపై రోజురోజుకూ పెరుగుతున్న ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శనం అని పేర్కొన్నారు. ప్లలె, పట్టణం తేడా లేకుండా రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి మందగించింది. ఎన్నికల హామీలు గాలిలో కలిసిపోయాయి. సంక్షేమ పథకాలు అటకెక్కాయి. అందువల్లనే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీకి ఓటు అనే కొరడాతో ప్రజలు బుద్ధి చెప్పారు. కాంగ్రెస్‌ను గద్దె దించే శక్తి ఒక్క బీఆర్ఎస్‌కు మాత్రమే ఉందని, భవిష్యత్తులో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని మొన్న పంచాయితీ ఫలితాలు, నేడు మున్సిపల్ ఫలితాలు కుండబద్దలు కొట్టి చెప్పాయన్నారు. అధికార పక్షం దౌర్జన్యాలను ఎదుర్కొని, ప్రతిపక్షంలో ఉంటూ సాధించిన ఈ ఫలితాలు బీఆర్ఎస్ పార్టీకి కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయి. పాలన గాలికి వదిలి.. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయకుండా కాలం గడుపుతున్న రేవంత్ సర్కారు భరతం పడుతూనే ఉంటం. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్గ ÷ఫైల్యాలను ఎండగడుతూనే ఉంటం. ప్రజల ఆశీస్సులతో తెలంగాణలో గులాబీ జెండా ఎగురేసేందుకు నిర్విరామ పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ అక్రమాలు, దౌర్జన్యాలకు ఎదురొడ్డి కార్పొరేటర్లు, కౌన్సిలర్లుగా గెలిచి సత్తా చాటిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా సైనికులందరికి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు.

## అక్రమ సరోగసీ రాకెట్...

(మొదటిపేజీ తరువాయి)

నమ్రతను శుక్రవారం అరెస్ట్ చేసింది. అనంతరం ఆమెను కోర్టులో హాజరుపరచగా, ఫిబ్రవరి 26 వరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ అండ్ రీసెర్చ్ సెంటర్ పేరుతో నమ్రత ఈ అక్రమ దందా నడిపినట్లు ఈడీ దర్యాప్తులో తేలింది. సంతానం లేని దంపతుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేసి, వారికి సరోగసీ ద్వారా బిడ్డను అందిస్తామని నమ్మించేవారు. అయితే, పేదరికంతో బిడ్డలను పెంచుకోలేని గర్భిణులను ఏజెంట్ల ద్వారా గుర్తించి, పుట్టిన వెంటనే శిశువులను కొనుగోలు చేసేవారని ఈడీ ఆరోపించింది. ఆడశిశువుకు రూ. 3.5 లక్షలు, మగశిశువుకు రూ. 4.5 లక్షలు చెల్లించి, వారిని సంతానం లేని దంపతులకు అమ్మేవారని దర్యాప్తులో వెల్లడైంది. ఈ రాకెట్‌పై గతంలోనే హైదరాబాద్ గోపాలపురం పోలీస్ స్టేషన్‌లో చీటింగ్, చైల్డ్ ట్రాఫికింగ్ వంటి అభియోగాలపై పలు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఆ కేసుల్లో 2025 నవంబర్‌లో బెయిల్‌పై విడుదలైన ఆమె, మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేపట్టిన ఈడీ విచారణకు సహకరించకపోవడంతో తాజాగా పీఎంఎల్ఏ చట్టం కింద అరెస్ట్ చేశారు. సికింద్రాబాద్‌లోని ఆసుపత్రి లైసెన్సు రద్దు కాగా, విశాఖపట్నం కేంద్రంగా ఈ దందాను కొనసాగించినట్లు ఈడీ గుర్తించింది. దంపతులనే అసలు తల్లిదండ్రులుగా చూపిస్తూ నకిలీ జనన ధృవపత్రాలు సృష్టించినట్లు కూడా ఈడీ తెలిపింది. ఈ రాకెట్‌లో ఏజెంట్లు, సబ్–ఏజెంట్ల నెట్‌వర్క్ కీలకంగా వ్యవహరించిందని, దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు వివరించారు.

# నల్లగొండ అంటే కాంగ్రెస్

- నల్లగొండ కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే కాకుండా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మున్సిపాల్టీల్లో సత్తా చాటాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పరంపర కొనసాగుతుంది
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ ఆదరించిన రాష్ట్ర ప్రజలకు హృదయ పూర్వక కృతజ్ఞతలు
- బిఆర్ఎస్ ఓటమి ఒప్పుకొని.. ఆత్మ విమర్శ చేసుకోవాలి
- రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి





**నల్లగొండ:** నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలలో విజయం సాధించి చైర్మన్ పీఠం కైవసం చేసుకోవడం పట్ల రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. నల్లగొండకు చేరుకుని గెలుపొందిన పార్టీ అభ్యర్థులకు విషెస్ తెలిపారు. ఈ సందర్భంగా క్లాక్ టవర్ సెంటర్లో మాట్లాడారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్‌ను హైదరాబాదుకు దీటుగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. గెలుపొందిన అభ్యర్థులంతా అభివృద్ధి కోసం కృషి చేయాలని తెలిపారు. ఎన్నికలలో గెలుపోటములు సహజమని అన్నారు. ఓడిపోయిన అధైర్య పడకుండా డివిజన్లో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. నల్లగొండ అంటే కాంగ్రెస్ అని...కాంగ్రెస్ అంటే నల్లగొండ అని ప్రజలు మరోసారి రుజువు చేశారని పేర్కొన్నారు. మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక తర్వాత నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్‌లో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని అన్నారు. వారానికి రెండు రోజులు నల్లగొండలోనే ఉండి పేదోళ్ల కష్టాలు, సమస్యలు నిర్వహిస్తానని పేర్కొన్నారు. ఇకనుంచి ప్రతి డివిజన్లో ప్రజా దర్బారు నిర్వహిస్తానని వెల్లడించారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గెలుపొందిన పార్టీ అభ్యర్థుల ందరికీ విషెస్ తెలిపారు ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, తిప్పర్తి మాజీ జెడ్పీటిసి పాశం రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, కార్పొరేటర్లు ఇటికాల మంగమ్మ శ్రీనివాస్, మారగొని నవీన్ గౌడ్ తదితరులు ఉన్నారు

## కొత్తగూడెంలో హంగ్ పరిస్థితి

### సిపిఐకి ఓపెన్‌గా మద్దతు తెలిపిన కేటీఆర్



**హైదరాబాద్, ఫిబ్రవరి 13:** కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల్లో హంగ్ ఏర్పడిన నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అసక్తికర కామెంట్స్ చేశారు. కొత్తగూడెంలో మాతో కలిసొస్తే సీపీఐకి అన్ కండిషనల్ సపోర్ట్ చేస్తామని కేటీఆర్ ఓపెన్ ఆఫర్ ఇచ్చారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో మొత్తం 60 స్థానాలకు గానూ సీపీఐకి 22, కాంగ్రెస్‌కు 22, బీఆర్ఎస్‌కు 8, బీజేపీ, సీపీఎం పార్టీలకు చెరో స్థానం దక్కింది. మిగతా ఆరు చోట్ల ఇండిపెండెంట్లు విజయం సాధించారు. దీంతో అక్కడ హంగ్ ఏర్పడింది. ఇప్పుడు మేయర్ పదవి దక్కాలం టే సీపీఐకి ఇంకా 9 స్థానాలు అవసరం. ఎమ్మెల్యే కూనమనేని ఎక్స్ ఆఫీసియో ఓటుతో పాటు బీఆర్ఎస్ 8 ఓట్లు కలిస్తే కొత్తగూడెం మేయర్ పీఠం సీపీఐకి దక్కే అవకాశముంది. ఇవాళ సింగరేణిని కాంగ్రెస్, బీజేపీలు కలిసి దోచుకుంటున్నాయి. సింగరేణిలో దోపిడిని అడ్డుకోవడంలో మాతో కలిసొస్తే సీపీఐకి మద్దతిస్తామని కేటీఆర్ అన్నారు. ఇవాళ సింగరేణిలో దోపిడీ జరుగుతుంటే కేంద్రంలో ఉన్న బీజేపీ పట్టించుకోవట్లేదు. అంటే ఈ రెండు పార్టీలు కలిసే సింగరేణిని దోచుకుంటున్నాయి. సింగరేణిలో జరుగుతున్న స్కాంలు, దుర్మార్గాలకు అడ్డు కట్ట వేయాలంటే మేం సీపీఐతో కలిసొస్తామని కూనమనేనికి ఓపెన్ ఆఫర్ ఇచ్చామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు.

## సంగారెడ్డి, సదాశివపేటలో కాంగ్రెస్ హవా

### విజయంపై జగ్గారెడ్డి హర్షం

**సంగారెడ్డి, ఫిబ్రవరి 13 :** సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. సంగారెడ్డి మున్సిపాలిటీలో మొత్తం 38 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 22 వార్డుల్లో విజయం సాధించింది. అలాగే బీఆర్ఎస్ 10, బీజేపీ 2 స్థానాల్లో గెలవగా.. ఇతరులు 4 వార్డుల్లో గెలిచారు. దీంతో చైర్మన్ పదవి కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్లింది. సదాశివపేటలో మొత్తం 26 వార్డుల్లో కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 8 వార్డుల్లో విజయం సాధించింది. బీజేపీ, ఇండిపెండెంట్ అభ్యర్థులు ఒక్కో స్థానం దక్కించుకున్నారు. ఈ విజయంపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంతోషం వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేశారు. సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి, ఘనమైన విజయాన్ని అందించిన ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. 'పార్టీ అభ్యర్థుల విజయం కోసం అహర్నిశలు శ్రమించిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు' అని పేర్కొన్నారు. అలాగే 'నేను ఇచ్చిన హామీ మేరకు సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాను' అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి సహకారంతో ఈ రెండు మున్సిపాలిటీలను సమగ్రంగా అభివృద్ధి చేస్తానని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ హామీ ఇచ్చారు. కాగా.. ఈ రెండు మున్సిపాలిటీల్లో జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటా ప్రచారం చేసి అభ్యర్థుల విజయానికి కీలక పాత్ర పోషించారు. బీఆర్ఎస్ నేతలు విస్తృతంగా ప్రచారం చేసినప్పటికీ కాంగ్రెస్ పైచేయి సాధించింది.

## ఇబ్రహింపట్నంలో ఎగిరిన గులాబీ జెండా

### 24 వార్డుల్లో 13 స్థానాలను చేజిక్కుంచుకున్న పార్టీ

**రంగారెడ్డి, ఫిబ్రవరి 13:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో కౌంటింగ్ పూర్తయింది. బీఆర్ఎస్ అభ్యర్థులు ఎక్కువ వార్డులను కైవసం చేసుకోవడంతో ఇక్కడ బిఆర్ఎస్ పాగా వేసింది. మొత్తం 24 వార్డుల్లో బీఆర్ఎస్ 13 స్థానాల్లో విజయం సాధించింది. అధికార కాంగ్రెస్ పార్టీ 8 వార్డులను సొంతం చేసుకోగా.. బీజేపీ అభ్యర్థులు 2 వార్డుల్లో గెలుపొందారు. స్వతంత్ర అభ్యర్థి ఒక వార్డులో విజయం సాధించారు. గెలుపొందిన అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. 1వ వార్డు : బీజేపీ – ముత్యాల శ్యామల, 2వ వార్డు: కాంగ్రెస్ – నీళ్ల భాను బాబు, 3వ వార్డు: స్వంతంత్ర అభ్యర్థి – దాసరి మురళీకృష్ణ (90 మెజారిటీ) 4వ వార్డు: బీఆర్ఎస్ – కొండ్రు ప్రవీణ్ కుమార్, 5వ వార్డు: బీఆర్ఎస్ – జెర్కొని మమత రాజు, 6వ వార్డు: కాంగ్రెస్ – మహమ్మద్ అమీనా బేగం, 7వ వార్డు: బీఆర్ఎస్ – సుదర్శన్ రెడ్డి, 8వ వార్డు: కాంగ్రెస్ – వర్థ్య రాందాస్, 9వ వార్డు: కాంగ్రెస్ – దారు రాఘవేంద్రరావు, 10వ వార్డు: కాంగ్రెస్ – విజయం దొంతర మోని భార్గవి, 11వ వార్డు: బీఆర్ఎస్ – కొండ్రు శ్రీలత, 12వ వార్డు: బీఆర్ఎస్ – కొండిగారి త్రిలోక్ కుమార్ 13వ వార్డు: కాంగ్రెస్ – ఇందూరి శ్రీనివాస్, 14వ వార్డు: కాంగ్రెస్ – ఎదుల్లా విజయలక్ష్మి, 15వ వార్డు: బీఆర్ఎస్– క్యామ శంకర్ (100 ఓట్ల మెజారిటీ), 16వ వార్డు: బీఆర్ఎస్ – అల్వాల జ్యోతి వెంకటరెడ్డి (343 మెజారిటీ ), 17వ వార్డు: బీఆర్ఎస్ – మడుపు లక్ష్మమ్మ, 18వ వార్డు: బీజేపీ – సిద్ధం భానుప్రియ 19వ వార్డు: బీఆర్ఎస్ – ఆకుల యాదగిరి, 20వ వార్డు: బీఆర్ఎస్ – మంద జయ, 21వ వార్డు: బీఆర్ఎస్ – చిలుక బుగ్గ రాములు, 22వ వార్డు: కాంగ్రెస్ – కప్పరి స్రవంతి, 23వ వార్డు: బీఆర్ఎస్ – నీలం శ్వేతా 24వ వార్డు: బీఆర్ఎస్ – గూడూరు గిరీశ్ గెలుపొందారు.

## కొత్తగూడెం కార్పోరేషన్‌లో కమ్యూనిస్టుల హవా

- అత్యధిక స్థానాలతో ముందంజలో సిపిఐ
- హంగ్ ఏర్పడడంతో క్యాంప్ రాజకీయాలు మొదలు



**భద్రాద్రికొత్తగూడెం, ఫిబ్రవరి 13:** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కొత్తగా ఏర్పడిన కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ వేదికగా ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్ని చాటుకోగా, కొత్తగూడెం కార్పొరేషన్‌లో మాత్రం సీపీఐ అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఇక్కడ ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో ఇప్పటికే క్యాంపు రాజకీయాలు వేడెక్కాయి. మొత్తం 60 డివిజన్లు ఉన్న కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐ మిత్రపక్షాలతో కలిసి 25 స్థానాల్లో విజయం సాధించి ముందంజలో ఉంది. అధికార కాంగ్రెస్ పార్టీ 21 డివిజన్లను కైవసం చేసుకోగా, బీఆర్ఎస్ 9 స్థానాల్లో గెలుపొంది కింగ్ మేకర్‌గా మారింది. బీజేపీ, సీపీఎం తలో స్థానాన్ని గెలుచుకోగా, ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. స్వతంత్రులలో ముగ్గురు ఇప్పటికే సీపీఐకి మద్దతు ప్రకటించే అవకాశం ఉండటంతో ఎర్రజెండా పీఠం ఎక్కే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. కార్పొరేషన్ పీఠాన్ని దక్కించుకోవడానికి సీపీఐ, కాంగ్రెస్ పార్టీలు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశాయి. తమ అభ్యర్థులు చేజారిపోకుండా ఉండేందుకు సీపీఐ ఇప్పటికే క్యాంపు రాజకీయాలకు తెరలేపింది. మరోవైపు, బీఆర్ఎస్ గెలిచిన 9 స్థానాలు ఇక్కడ అత్యంత కీలకం కానున్నాయి. కాంగ్రెస్‌తో ఉన్న విభేదాల దృష్ట్యా బీఆర్ఎస్ శ్రేణులు సీపీఐకి మద్దతు ఇచ్చే దిశగా ఆలోచిస్తున్నట్లు సమాచారం. పాల్వంచ మున్సిపాలిటీని కొత్తగూడెంలో విలీనం చేసిన తర్వాత జరిగిన మొదటి ఎన్నికలు కావడంతో ఈ విజయం అన్ని పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారింది. ఖమ్మం , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని ఏడు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ వన్ సైడ్ విజయాలను నమోదు చేసింది. అయితే ఫలితాల వెల్లడి సమయంలో కొన్ని చోట్ల రీకౌంటింగ్ వివాదాలు తలెత్తాయి. ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నియోజకవర్గ పరిధిలోని ఏదులాపురం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ అభ్యర్థి కేవలం 3 ఓట్ల తేడాతో ఓడిపోవడంతో ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోయిన చోట రీకౌంటింగ్ నిర్వహిస్తూ, తమకు అవకాశం ఇవ్వడం లేదని బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు దిగాయి. వైరా, సత్తుపల్లి, కల్లూరులో కూడా ఇదే తరహా వివాదాలు కొనసాగుతున్నాయి.

## హైదరాబాద్‌పైనా కాషాయ జెండా ఎగరేస్తాం

### కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**కరీంనగర్, ఫిబ్రవరి 13 :** వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో హైదరాబాద్‌పై కాషాయ జెండా ఎగరవేస్తామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఓవైసీ కళ్లలో ఆనందం కోసమే జీహెచ్ఎంసీని ముక్కల చేశారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి పాలిట అదే మరణ శాసనం కాబోతోందన్నారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో బీజేపీ 30 డివిజన్లను కైవసం చేసుకుంది. దీనిపై కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. తెలంగాణలో తొలిసారి కరీంనగర్ కార్పొరేషన్‌పై కాషాయ జెండా ఎగరేశామని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు పట్టించుకో లేదన్నారు. కాంగ్రెస్‌తో సంసారం చేస్తూ బీఆర్ఎస్‌కు కన్ను కొడుతున్న ఎంఐఎంను ప్రజలు చెంప చెళ్లుమన్పించారని చెప్పారు. అవినీతి, అక్రమాలకు తావు లేకుండా కరీంనగర్‌ను అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు.

## నిజామాబాద్ కార్పోరేషన్‌పై బిజెపి పట్టు

### ఏడు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ 4 గెలుపు

**నిజామాబాద్, ఫిబ్రవరి 13:** తెలంగాణ వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ పక్రియ కొనసాగుతోంది. ఇప్పటివరకు ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. అత్యధిక మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ సత్తా చాటుతోంది. నిజామాబాద్ కార్పోరేషన్‌పై బిజెపి పట్టు సాధించింది.. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోనూ అధికార పార్టీ తన హవాను కొనసాగిస్తోంది. మొత్తం ఒక కార్పొరేషన్, 7 మున్సిపాలిటీలకు గానూ.. 4 మున్సిపాలిటీలను హస్తం పార్టీ కైవసం చేసుకుంది. భీంగల్ మున్సిపాలిటీలో మొత్తం 12 సీట్లకు గాను కాంగ్రెస్ – 8, బీఆర్ఎస్ – 4 స్థానాలు గెలుచుకుంది. . బిచ్కుంద మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులు ఉండగా కాంగ్రెస్ – 8, బీఆర్ఎస్ – 2 స్థానాలు దక్కించుకుంది. ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో 12 స్థానాలకు గాను కాంగ్రెస్ – 10, బీఆర్ఎస్ – 1, ఇండిపెండెంట్ – 1 స్థానంలో గెలుపొందారు. బిచ్కుంద మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులు ఎక్కువ వార్డులను సొంతం చేసుకున్నారు. బిచ్కుంద మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. మొత్తం 12 వార్డులకు గానూ 10 వార్డుల్లో హస్తం పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. బీఆర్ఎస్ 2 వార్డులను మాత్రమే సొంతం చేసుకుంది. వార్డు 1: కాంగ్రెస్ – గోనె హన్మవ్వ, వార్డు 2: కాంగ్రెస్ – చిన్న మారుతి, వార్డు 3: కాంగ్రెస్ – కార్తీక ధర్పల్, వార్డు 4: బీఆర్ఎస్ – బొమ్మల అనితవార్డు 5: బీఆర్ఎస్ – శ్యామల, వార్డు 6: కాంగ్రెస్ – నౌషా నాయక్, వార్డు 7: కాంగ్రెస్ – ముజాహిద్, వార్డు 8: కాంగ్రెస్ – షేక్ గులాం సందానీ, వార్డు 9: కాంగ్రెస్ – ధర్పల్ గంగాధర్, వార్డు 10: కాంగ్రెస్ – మఠం మానస, వార్డు 11: కాంగ్రెస్ – భాగ్యలక్ష్మి, వార్డు 12: కాంగ్రెస్ – సీమ షెట్కర్ గెలుపొందారు.

## సిఎం సొంత నియోజకవర్గంలో కాంగ్రెస్ హవా

**వికారాబాద్, ఫిబ్రవరి 13:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. కొడంగల్, మద్దూర్, కోస్గి మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. కొడంగల్‌లో 10 వార్డులు, మద్దూర్‌లో 9 వార్డులు, కోస్గిలో 8 వార్డులను కాంగ్రెస్ దక్కించుకుంది. వికారాబాద్ జిల్లా కొడంగల్ మున్సిపాలిటీలో వార్డులు –12 ఉండగా కాంగ్రెస్ – 10 బీఆర్ఎస్ – 1 ఎంఐఎం – 1గెల్చుకుంది. నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలి టీలో వార్డులు–16 ఉండగా కాంగ్రెస్ – 9, బీఆర్ఎస్ – 6, ఇండిపెండెంట్ – 1, స్థానం గెలుచుకున్నారు. కోస్గి మున్సిపాలిటీలో వార్డులు –16 ఉండగా కాంగ్రెస్ – 8 గెల్చుకుంది.



## మున్సిపోల్స్‌లో భారీ విజయం

### సిఎం రేవంత్‌కు ప్రియాంక అభినందన

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రియాంక గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఢిల్లీలో శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ భేటీలో తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై చర్చ జరిగినట్లు సమాచారం. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంపై ప్రియాంక గాంధీ హర్షం వ్యక్తం చేసినట్లు సమాచారం. సీఎం రేవంత్ ను ప్రియాంక ప్రత్యేక్యంగా అభినందించినట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారు కాబట్టే.. కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం కట్టబెట్టారని ప్రియాంక గాంధీకి తెలియజేశారు సీఎం రేవంత్.

## పటాన్‌చెరులో చక్రం తిప్పిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

### ఐదు మున్సిపాలిటీల్లో బిఆర్ఎస్ గెలుపు

**సంగారెడ్డి, ఫిబ్రవరి 13 :** పఠాన్‌చెరు నియోజకవర్గంలోని మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ తగిలింది. బీఆర్ఎస్ పార్టీ జోరు కొనసాగుతోంది. ఈ నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీల్లో ఏ ఒక్క చోట కూడా కాంగ్రెస్‌కు మెజార్టీ వార్డులు దక్కలేదు. గుమ్మడిదల, గడ్డపో తారం మున్సిపాలిటీలు బీఆర్ఎస్ కైవసం అయ్యాయి. గుమ్మడిదలలో బీఆర్ఎస్ భారీ మెజార్టీతో గెలుపొందగా, గడ్డపోతారంలో కూడా స్పష్టమైన ఆధిక్యంతో పార్టీ విజయం సాధించింది. మిగిలిన మూడు మున్సిపాలిటీలైన ఇంద్రేశం, ఇస్నాపూర్, జిన్నారంలోనూ బీఆర్ఎస్‌కు అత్యధిక వార్డులు దక్కాయి. మున్సిపల్ ఎన్నికల్లో పఠాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఆయన సోదరుడు మధుసూదన్ రెడ్డి చక్రం తిప్పారు. మున్సిపల్ ఎన్నికల ముందు బీఆర్ఎస్‌లో చేరిన మధుసూదన్ రెడ్డి, ఎమ్మెల్యే అనుచరులు కీలక పాత్ర పోషించారు. పార్టీలో చేరకుండానే ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి బీఆర్ఎస్ గెలుపునకు విస్తృతంగా కృషి చేశారు. ఆయన మద్దతుతోనే బీఆర్ఎస్ ఈ ఐదు మున్సిపాలిటీల్లో ఆధిపత్యం సాధించినట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది.

## సుల్తానాబాద్‌లో ఎగిరిన కాంగ్రెస్ జెండా

### 15 స్థానాల్లో 12 గెలుచుకున్న హస్తం పార్టీ

**పెద్దపల్లి, ఫిబ్రవరి 13:** సుల్తానాబాద్ మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. అత్యధిక స్థానాల్లో హస్తం పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీలో మొత్తం 15 వార్డులకు గానూ 12 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. బీఆర్ఎస్, బీజేపీ, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలు ఒక్కో స్థానాన్ని దక్కించుకున్నాయి. సుల్తానాబాద్ మున్సిపాటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడంతో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. 1వ వార్డు: కాంగ్రెస్ – ఈర్ల స్వరూప, 2వ వార్డు : కాంగ్రెస్ – గాజుల రాజమల్లు, 3వ వార్డు: బీజేపీ – కందునూరి సమత, 4వ వార్డు: కాంగ్రెస్ – బిరుదు కృష్ణ, 5వ వార్డు: కాంగ్రెస్ – గరిగే శోభారాణి, 6వ వార్డు: కాంగ్రెస్ – బాకం సాయికిరణ్, 7వ వార్డు: కాంగ్రెస్ – వర ప్రదీప్, 8వ వార్డు: కాంగ్రెస్ – చింతల రాజు, 9వ వార్డు: కాంగ్రెస్ – టికే ప్రభాకర్, 10వ వార్డు: కాంగ్రెస్ – అంతటి పుష్పలత 11వ వార్డు: బీఆర్ఎస్ – కల్వల శంకరమ్మ, 12వ వార్డు: ఏఐఎఫ్‌బీపీ – అమిరిశెట్టి శ్రావణి, 13వ వార్డు: కాంగ్రెస్ – సిద్ధ తిరుపతి, 14వ వార్డు: కాంగ్రెస్ – వేగోళం పద్మ, 15వ వార్డు: కాంగ్రెస్ – గాదాసు మంజుల గెలుపొందారు.

## చండూరులో హస్తం హవా

### 10 వార్డుల్లో 6 గెల్చుకున్న కాంగ్రెస్

**నల్లగొండ, ఫిబ్రవరి 13:** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అత్యధిక స్థానాల్లో అధికార పార్టీ హవా కొనసాగింది. చండూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో చండూరు మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. మొత్తం 10 వార్డుల్లో కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 3, సీపీఐ ఒక స్థానాన్ని దక్కించుకున్నాయి. 1వ వార్డు: బీఆర్ఎస్ – తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, 2వ వార్డు: కాంగ్రెస్ – బుషిపాక వాసు, 3వ వార్డు: బీఆర్ఎస్ – సామ సుజాత యాదవ రెడ్డి, 4వ వార్డు: సీపీఐ – జెల్లా ధనమ్మ, 5వ వార్డు: బీఆర్ఎస్ – కొండ్రెడ్డి మధు , 6వ వార్డు: కాంగ్రెస్ – కోడి శ్రీనివాసులు, 7వ వార్డు: కాంగ్రెస్ – కోడి సుష్మ వెంకన్న, 8వ వార్డు: కాంగ్రెస్ – భూతరాజు దశరథ, 9వ వార్డు: కాంగ్రెస్ – కలిమికొండ జనార్ధన్, 10వ వార్డు: కాంగ్రెస్ – కటకం రమేశ్ గెలుపొందారు.

## నేరేడుచర్లలో జనసేన బోణీ

### 14వ వార్డులో గెలుపొందిన ఆరూరి విజయలక్ష్మి

**సూర్యాపేట, ఫిబ్రవరి 13:** జనసేన పార్టీ తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో ఖాతా తెరిచింది. సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో జనసేన అభ్యర్థి ఘన విజయం సాధించారు. 14వ వార్డులో జనసేన తరఫున పోటీ చేసిన విజయలక్ష్మి ఆరూరి 60 ఓట్ల మెజారిటీతో విజయకేతనం ఎగుర వేసింది. ఈ గెలుపుపై ఇప్పటికే పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి రియాక్ట్ అయ్యారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. కాగా.. ఈ మున్సిపాలిటీలో మొత్తం 15 స్థానాలకు గానూ 9 వార్డుల్లో కాంగ్రెస్, 5 వార్డుల్లో బీఆర్ఎస్ గెలుపొందగా, ఒక వార్డును జనసేన దక్కించుకుంది. అయితే.. విజయలక్ష్మి గెలుపుతో తెలంగాణలోని జనసేన కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. తెలంగాణలో ఇప్పటివరకు ప్రధాన పార్టీలు హోరాహోరీగా తలపడుతున్నాయి. అలాంటి పరిస్థితుల్లో కొత్త శక్తిగా ఎదగాలని చూస్తున్న జనసేనకు ఈ గెలుపు ప్రోత్సాహాన్ని ఇస్తోందని అభిమానులు చెబుతున్నారు. రాబోయే రోజుల్లో గ్రామ, పట్టణ స్థాయిలో పార్టీ విస్తరణపై దృష్టి పెట్టే అవకాశాలు ఉంటాయా అనే అంశాన్ని జనసేన పార్టీ నిర్ణయించాలి.

# మున్సిపల్ ఫలితాల్లో కవిత సంచలనం

- వడ్డేపల్లి మున్సిపాలిటీ జాగృతి కైవసం
- ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కింద పోటీచేసి విజయం

**గద్వాల, ఫిబ్రవరి 13 :** తెలంగాణలోని మున్సిపాలిటీ ఫలితాల్లో సంచలనం నమోదయ్యింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ఇప్పటికే చాలా మున్సిపాలిటీల ఫలితాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత ఖాతాలో ఒక మున్సిపాలిటీ చేరింది. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి మున్సిపాలిటీని కవిత పార్టీ అయిన తెలంగాణ జాగృతి పార్టీ కైవసం చేసుకుంది. తెలంగాణ జాగృతి పార్టీ అభ్యర్థులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సింబల్ పై పోటీ చేసిన విషయం తెలిసిందే. జాగృతి పార్టీ నేత వాడేపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ అభ్యర్థులు ఎనిమిది స్థానాల్లో ఫార్వర్డ్ బ్లాక్ సింబల్‌తో పోటీ చేసి విజయం సాధించారు. మున్సిపాలిటీలో మొత్తం 10 వార్డులు ఉండగా.. కవిత జాగృతి పార్టీ అభ్యర్థులు ఎనిమిది స్థానాల్లో, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ అభ్యర్థులు చెరో వార్డులో విజయం సాధించారు. జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోని వడ్డేపల్లి మున్సిపాలిటీలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఘన విజయం సాధించింది. ఏఐఎఫ్‌బీ తరఫున పోటీ చేసిన కీలక అభ్యర్థి శ్రీను గత నెల రోజుల కింద మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధినేత్రి కవిత



వెంట ఉన్నారు. ఆమెతో కలిసి పని చేశారు. అయితే.. వడ్డేపల్లి మున్సిపాలిటీలో మొత్తం 10 వార్డులకు గానూ.. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ 8 గెలుచుకుంది. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ కు ఒక్కో సీటు లభించింది. బీజేపీ, జనసేనకు మాత్రం ఒక్క సీటు కూడా రాలేదు. ముందుగానే కవిత తమ పార్టీకి చెందిన అభ్యర్థులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తరుపున పోటీ చేస్తారని కవిత ప్రకటించారు. బీఆర్‌ఎస్ పార్టీలో విభేధాల అనంతరం పార్టీ కవితను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఆమె ఒంటిరిగా మిగిలిపోయింది. ఈ విభేధాల అనంతరం జరిగిన తొలి ఎన్నికల్లో ఏకంగా ఒక మున్సిపాలిటీని కైవసం చేసుకోవడం ఆసక్తిగా మారింది.

# హంగ్ మున్సిపాలిటీల్లో హార్స్ ట్రేడింగ్

## అప్పుడే బేరసారాలు మొదలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13 :** తెలంగాణ వ్యాప్తంగా 7 మున్సిపల్ కార్పొరేషన్‌లు,116 మున్సిపాలిటీ లకు బుధవారం ఎన్నికలు జరుగగా.. శుక్రవరాంఓట్ల లెక్కింపు పక్రియ కొనసాగుతోంది. మొత్తం 136 కౌంటింగ్ కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు జరుగుతోంది. మధ్యాహ్నం 3 గంటల వరకు వెల్లడి అయిన ఫలితాల ప్రకారం.. కాంగ్రెస్ పార్టీ 90కి పైగా మున్సిపాలిటీల్లో, బీఆర్‌ఎస్ 24 మున్సిపాలిటీల్లో విజయాలు సాధించాయి. అయితే పలు చోట్ల అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్‌ఎస్ పార్టీ మధ్య గట్టిపోటీ నడుస్తోంది. ఏ పార్టీ మ్యాజిక్ ఫిగర్ అందుకోక కొన్నిచోట్ల హంగ్ ఏర్పడింది. దాంతో ఆయా మున్సిపాలిటీల్లో హార్స్ ట్రేడింగ్‌కు తెర లేచింది. మ్యాజిక్ ఫిగర్ కోసం అప్పుడే బేరసారాలు మొదలయ్యాయి. చైర్ పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికల్లో స్వతంత్రులు, ఎక్స్ అఫిషియో సభ్యులు కీలకం కానున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల వరకు మొత్తం 16 మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడింది. ప్రజలు హంగ్ తీర్పు ఇచ్చిన మున్సిపాలిటీల్లో పరకాల, అలంపూర్, నర్సాపూర్, జిన్నారం, కేసముద్రం, ఇస్నాపూర్, ఆసిఫాబాద్, జమ్మికుంట, జనగామ, కామారెడ్డి, అమరచింత, కోహీర్, దేవరకద్ర, ఆసిఫాబాద్, వేముల వాడ, రాయికల్, జహీరాబాద్, మహబూబాబాద్, ఆలియాబాద్, బోధన్, గద్వాల, బెల్లంపల్లి, క్యాతనపల్లి మున్సిపాలిటీలు ఉన్నాయి. ఇప్పటివరకు వెల్లడైన ఫలితాల ప్రకారం.. బీఆర్‌ఎస్ పార్టీ తన ఖాతాలో 24 మున్సిపాలిటీలు వేసుకుంది. సంగారెడ్డి జిల్లాలోని గడ్డపోతారం, ఇంద్రేశం, గుమ్మడిదల.. జోగులాంబ గద్వాల జిల్లాలోని అయిజ, మహబూబాద్ జిల్లాలోని తొర్రూరు, రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం, సూర్యాపేట జిల్లాలోని తిరుమలగిరి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని ఎల్లంపేట మున్సిపాలిటీలు ఉన్నాయి. ఇక అధికార కాంగ్రెస్ పార్టీ నేరేడు చర్ల, హుజూర్‌నగర్, హాలియా, కోదాడ, నందికొండ, చండూరు, భూత్పూర్, ధర్మపురి, భీంగల్, బిచ్కుంద, బాన్సువాడ, ఎల్లారెడ్డి, చొప్పదండి, సుల్తానాబాద్, మంథని, హుస్నాబాద్, మరిపెడ, డోర్నకల్, నారాయణఖేడ్, అశ్వారావుపేట, స్టేషన్ ఘన్‌పూర్, ఆందోలు-జోగిపేట, సదాశివపేట, హుజూరాబాద్, కొల్లాపూర్, మద్దూరు, పెబ్బేరు, స్టేషన్‌ఘన్‌పూర్, మధిర మున్సిపాలిటీల్లో గెలిచింది. కాగా అనూహ్య రీతిలో వడ్డేపల్లి మున్సిపాలిటీని ఫార్వ ర్డ్ బ్లాక్ గెలుచుకుంది. ఇక ఇతర పార్టీలు ఏ మున్సిపాలిటీలోనూ అధికారానికి దరిదాపుల్లో లేవు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఎల్లంపేట మున్సిపాలిటీని బీఆర్‌ఎస్ కైవసం చేసుకుంది. మున్సిపల్ పరిధిలోని 24 వార్డులకు గాను బీఆర్‌ఎస్ 12, కాంగ్రెస్ 8, బీజేపీ 4 స్థానాలను దక్కించుకుంది. బీఆర్‌ఎస్ కు చెందిన ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలు విస్తృత ప్రచారం నిర్వహించి బీఆర్‌ఎస్ అభ్యర్థుల గెలుపునకు అవిరాళంగా కృషి చేశారు.

## జనగామలోనూ తప్పని హంగ్

**జనగామ, ఫిబ్రవరి 13 :** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కొనసాగుతోంది. ఇప్పటివరకు వెలువడిన ఫలితాల్లో 11 మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడింది. జహీరాబాద్, కేసముద్రం, కోహిర్, దేవరకద్ర, అలంపూర్, ఇస్నాపూర్, అమరచింత, జనగామ, ఆసిఫాబాద్, జమ్మికుంట, జిన్నారం, బోధన్, వేములవాడ, గద్వాల, ఆలియాబాద్ లో హంగ్ ఏర్పడింది. హంగ్ నేపథ్యంలో ఈ మున్సిపాలిటీల్లో స్వతంత్రులు కీలకం కానున్నారు. జనగామలో హంగ్ నేపథ్యంలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మున్సిపాలిటీ కైవసం చేసుకునేందుకు ఇండిపెండెంట్లు కీలకంగా మారారు. దీంతో చైర్మన్ పీఠం కోసం నలుగురు స్వతంత్ర అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. ఇక మిగిలిన వార్డుల్లో గెలిచిన అభ్యర్థులను పార్టీలోకి చేర్చుకునేందుకు కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నేతలు పోటాపోటీ పడుతున్నారు. ఈ క్రమంలోనే ఆలియాబాద్ మున్సిపాలిటీలో ఓ అభ్యర్థిని పలువురు వ్యక్తులు కారులో ఎక్కించుకుని తీసుకెళ్లారు. ఇప్పటివరకు వెలువడిన ఫలితాల్లో కాంగ్రెస్ 876 వార్డుల్లో గెలుపొందగా.. బీఆర్‌ఎస్ 462 వార్డుల్లో, బీజేపీ 138 వార్డుల్లో విజయం సాధించింది. ఇక గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీని ఫార్వర్డ్ బ్లాక్ కైవసం చేసుకుంది.

# 19 నుంచి శుభముహూర్త కాలం

## ఈ నెల 19 నుంచి ఏప్రిల్ 29 వరకు ఉంటాయంటున్న పండితులు

**కాకినాడ, ఫిబ్రవరి 13 :** ధనుర్మాసం.. మౌఢ్యమితో శుభ ముహూర్తాలు లేక ఇంతకాలు వివాహాలు, ఇతర శుభకార్యాల జరగలేదు. ముహూర్తాలు లేక వివాహాలు నిలిచి పోయిన వారికి ఇది శుభవార్తే. ఈ నెల 19వ తేదీ నుంచి వరుస ముహూర్తాలతో పెళ్లి సందడి ప్రారంభం కానుంది. నాలుగు నెలల పాటు వరుస ముహూర్తాలతో వివాహ వేదికలు కళకళ లాడనున్నాయి. మౌఢ్యమి రోజుల్లో పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు చేసుకుంటే శుభ ప్రథంగా ఉండదని పండితులు చెప్పారు. దీంతో ఆయా దినాల్లో ఆయా కార్యాలు జరగలేదు. ఈక్రమంలో మే వరకు అన్ని రకాల శుభకార్యాలకు అనుకూల మైన రోజులు ఉన్నట్లు పండితులు చెపుతున్నారు. ఫిబ్రవరి 19 నుంచి ఏప్రిల్ 29 వరకు ముహూర్తాలు ఉన్నట్లు పండితులు ప్రకటించారు.మౌఢ్యమి కారణంగానే డిసెంబరు నుంచి శుభ ముహుర్తాలు లేవు. ఈ కారణంగా వివాహాలు, ఇతర శుభకార్యాలు నిలిచిపోయాయి. ఈ సంవత్సరం ఎక్కువ ముహూర్తాలు ఉన్నందున వివాహాలు కూడా




ఎక్కువగా జరిగే అవకాశం ఉంది. దీంతో అటు వస్త్ర, బంగారం వ్యాపారాలు కళకళ లాడనున్నాయి.

# శివరాత్రి ఆదివారమే

## తేల్చి చెప్పిన పండితులు

**శ్రీశైలం, ఫిబ్రవరి 13 :** పరమ శివుడి పవిత్రమైన పర్వదినం మహా శివరాత్రి. మహా శివరాత్రి రోజు ఉపవాసంతో జాగారం చేస్తే ఎంతో పుణ్యంగా భావిస్తారు హిందూవులు. ఈ ఏడాది పండుగ ఏ రోజు వచ్చింది.. 15వ తేదీనా.. 16వ తేదీనా.. ఆదివారమా.. సోమవారమా అనే సందేహం చాలా మందిలో వ్యక్తం అవుతుంది. అందరూ 15వ తేదీనే మహారాత్రి అంటున్నా.. కొందరు మాత్రం 16వ తేదీ కదా అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. హిందూ మతంలో అత్యంత పవిత్ర పండుగల్లో ఒకటి అయిన మహాశివరాత్రి ఫిబ్రవరి 15వ తేదీ నాడు జరుపుకోవాలని పండితులు నిర్ణయించారు. చతుర్దశి తిథి ప్రారంభం: ఫిబ్రవరి 15 సాయంత్రం 5:04 గంటలకు ప్రారంభమై, తిథి ముగింపు: ఫిబ్రవరి 16 సాయంత్రం 5:34 గంటల వరకు ఉంటుంది. నిషిత కాల ముహూర్తం : ఫిబ్రవరి 15 12:09 నుండి 1:01 ఉంటుంది. హిందూ పండుగలను సాధారణంగా ఉదయ తిథి .. సూర్యోదయం.. ఆధారంగా జరుపుకున్నప్పటికీ, నిషిత కాలంలో చతుర్దశి వచ్చే రోజున మహాశివరాత్రిని జరుపుకుంటారు. ఈ నియమం ఆధారంగా, మహాశివరాత్రిని ఫిబ్రవరి 15న జరుపు కుంటారు. మహాశివరాత్రి రోజు అభిషేకం చేసేందుకు శుభ ముహూర్త సమయాలు మహాశివరాత్రి రోజు రాత్రి శివుని పూజకు అత్యంత పవిత్రమైన సమయం నిషిత కాలం అని పండితులు సూచిస్తున్నారు.



# రేవంత్‌ను బలోపేతం చేస్తున్న ఫలితాలు !



**తెలంగాణ పట్టణ పోరులో ఊహించినట్లుగానే కాంగ్రెస్ అధిక్యం చాటుకుంది. తాజాగా అందిన ఫలితాలను బట్టి ఆ పార్టీ మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవడం ఖాయమైంది. వరుస ఎన్నికలతో తనకు తిరుగులేదని చాటుకుంది. మొన్నటి పంచాయితీ ఎన్నికలు, నేటి పట్టణ ఎన్నికలు, రెండు ఉప ఎన్నికల్లో గెలుపు ద్వారా సత్తా చాటింది. రేవంత్ నాయకత్వానికి ఇది బలమైన పునాదిగా నిలవనుంది. ఇకపోతే ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న బిఆర్‌ఎస్ పార్టీ పట్ల ప్రజల్లో ఇంకా సానుకూలత వ్యక్తం కావడం లేదు. ప్రజల్లో వారు చేసిన అవినీతి తాలూకు మరకలు చెరిగి పోవడం లేదు. ప్రజలు ఇంకా వారిని నమ్మేస్థితికి రాలేదనే చెప్పాలి. బావాబామ్మర్దులు పోటాపోటీగా ప్రచారం చేసినా బిఆర్‌ఎస్ నావను గట్టెక్కించలేక పోయారు. వారు రెండో స్థానంతోనే సరిపెట్టుకోక తప్పడం లేదు. అలాగని కాంగ్రెస్‌కు పోటీ ఇచ్చే స్థాయిలో ఈ రెండో స్థానం లేదు.**

అందరూ అనుకున్నట్లుగానే కరీంనగర్, నిజామాబాద్ కార్పోరేషన్లలో బిజెపి ఆధిక్యం ప్రదర్శించింది. ఇది కేవలం కేంద్రమంత్రి బండి సంజయ్, ఎంపి ధర్మపురి అర్వింద్‌ల వ్యక్తిగత ప్రతిభ తప్ప మరోటి కాదు. బిజెపి ఊదరగొడుతున్నట్లుగా ప్రజల్లో ఆ పార్టీకి ఇంకా పెద్దగా అవకాశం రాలేదని తెలుసుకోవాలి. చిల్లర ఉపన్యాసాలు మాని తెలంగాణ పునర్నిర్మాణం కోసం ఏమైనా చేయాలన్న సంకల్పం ఆ పార్టీలో రావాలి. కేంద్రాన్ని ఒప్పించి ఓ నాలుగు అభివృద్ధి పనులను చేపడితే తప్ప బిజెపికి మనుగడ ఉండదు. ఇకపోతే అనూహ్య ఘటన ఒకటి చోటు చేసుకుంది. కుటుంబ పార్టీతో తెగదెంపులు చేసుకుని కొత్త పార్టీవైపు అడుగులు వేస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అనూహ్యంగా దూసుకు వచ్చారు. ఓ అడుగు పడేలా చేశారు. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గుర్తుతో పోటీకి దిగుతున్నట్లు ప్రకటించి రంగంలోకి దూకారు. ఆమె ప్రయత్నం ఫలించింది.

గద్వాల జిల్లా వడ్డేపల్లిలో ఏకంగా పాగా వేశారు. ఇది ఆమె రాజకీయ పార్టీ ప్రయత్నాలకు పెద్ద విజయంగానే చూడాలి. ఇక రాజకీయాల విషయానికి వస్తే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని నిరూపితం అవుతోంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ మనుగడ సాగించడంమే కాదు పటిష్టం అవుతోంది. పంచాయితీ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్ ఇప్పుడు నగర, పట్టణ ఓటర్లలోనూ తన పట్టు నిలుపుకుంది. 2023 అసెంబ్లీ ఎన్నికలతో మొదలైన కాంగ్రెస్ విజయ పరంపర లోక్‌సభ ఎన్నికలు, రెండు అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికలు, సర్పంచ్ ఎన్నికల్లో విజయాల వరకు సాగింది. తాజాగా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికల్లోనూ అదేజోరు కొనసాగించింది. రాష్ట్రవ్యాప్తంగా 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు బుధవారం జరిగిన పోలింగ్ తరవాత శుక్రవారం చేపట్టిన కౌంటింగ్‌లో కాంగ్రెస్ ఆధిక్యం కొనసాగింపు స్పష్టంగా కనిపించింది. కరీంనగర్, నల్లగొండ, నిజాబాద్, పాలమూరు, ఉమ్మడి వరంగల్, మెదక్ జల్లాల్లోనూ దాదాపు ఎక్కువ పట్టణాల్లో విజయం కైవసం చేసుకుంది. కాంగ్రెస్ తరపున అన్నీ తానై ఎన్నికల పక్రియకు నేతృత్వం వహించిన సీఎం రేవంత్‌రెడ్డి పార్టీలో మరింత బలపడే అవకాశం ఉంది. మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీయే ఆధిక్యతను కొనసాగించడం ద్వారా రేపటి మండల, జడ్పీల్లోనూ పట్టును కొనసాగిస్తుందన్న భరోసా ఏర్పడింది.

నగరాలు, పట్టణాల్లోని ఓటరు ఆలోచన భిన్నంగా ఉంటుందనే విషయం గుర్తించిన సిఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా అభివృద్ధిని తెరపైకి తెచ్చారు. మోడీకి గల్లీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. బిఆర్‌ఎస్ పాపాలను ఎండగట్టారు. ఇవన్నీ కూడా ఇంకా ప్రజల మదిలో చెదిరిపోలేదని తెలుసుకునే ఆయన ఈ తరహా ప్రచారంలో దూసుకు పోవడం కలిసివచ్చింది. కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లోనూ కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం అన్నది ప్రజలు కూడా గుర్తించారు. ఎందుకంటే అధికార పార్టీ అండవుంటే తప్ప అభివృద్ధి సాధ్యం కాదు. అందుకే ప్రజలు కూడా అధికార కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారని అనుకోవాలి. నగర, పట్టణ ప్రాంతాల్లో పౌర సమస్యల్ని ప్రధానంగా చర్చకు తెచ్చి వారిని లోచించేలా కాంగ్రెస్ నేతలు పనిచేశారు. ప్రధాన ప్రతిపక్షంగా బిఆర్‌ఎస్ పదేళ్ల పాటు తెలంగాణను ఏలింది. ఈ పదేళ్లలో అప్పుల చేసిందే తప్ప అభివృద్ధి చేయలేదు. ఆస్తులు పెంచుకుందే తప్ప ప్రజలను ఆదుకోలేదు. లక్షల కోట్లు ఆస్తులు కూడబెట్టారని గ్రామస్థాయి వరకు ప్రజల్లో ఇంకా చర్చ సాగుతోంది. కాలికి చెప్పుల్లేని బిఆర్‌ఎస్ నేతలు బెంజ్ కారుల్లో తిరుగుతుంటే ప్రజలకు మండడం ఖాయం. అందుకే అసెంబ్లీ ఎన్నికలు మొదలు అన్ని ఎన్నికల్లోనూ వాతలు పెడుతూ వచ్చారు. పెద్దాయన ఇల్లు కదలలేని స్థితలో ఉన్నారు. అది కూడా పార్టీకి మైనస్‌గా మారింది. మున్సిపల్ ఎన్నికల్లో బిజీ ఉన్నానంటూ టెలిఫోన్ టాపింగ్' విచారణకు వ్యవధి కోరిన పార్టీ అధినేత కేసీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంపై దృష్టిపెట్టలేక పోయారు. అయితే అందుకు భిన్నంగా రేవంత్ రెడ్డి నిరంతరం ఎన్నికల్లో గెలుపుపైనే దృష్టి సారించారు. అమెరికాలో ఉన్నా, దిశా నిర్దేశం చేశారు. రేవంత్‌రెడ్డి అన్నీ తానై ఎన్నికల బరువు బాధ్యత తీసుకున్నారు. స్వయంగా పలు జిల్లాలు పర్యటిస్తూ ఎన్నికల ప్రత్యక్ష-పరోక్ష ప్రచారంలో పాల్గొన్నారు. వనరుల్ని సమకూర్చారు. గెలుపు మంత్రం జపిస్తూ మంత్రుల్ని పురమా యించారు.

మంత్రులకు లోక్‌సభ నియోజకవర్గాల వారిగా బాధ్యతలు అప్పగించి బాధ్యతలు అప్పగించారు. మంత్రులు తమకు అప్పగించిన బాధ్యతల్లో తలమునకలై ఉండేలా నిరంతరం పర్యవేక్షించారు. అటు బిజెపిని, ఇటు బిఆర్‌ఎస్‌ను ఏక కాలంలో విమర్శలు చేస్తూ ప్రజల్లో చర్చ సాగేలా చేయడంలో రేవంత్ విజయం సాధించారు. అదే ఇప్పుడు పుర ఎన్నికల్లో విజయానికి బాటలు వేసింది. అయితే ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్‌ఎస్ అక్కడక్కడా కొన్నచోట్ల విజయం సాధించినా, గట్టి పోటీ ఇవ్వలేకపోయింది. అందుకేనేమో ఆ పార్టీ ఎన్నికల తెల్లారే కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడిందని పిల్లి శాపనార్థాలు చేసింది. ఇక తమదే అధికారం అంటూ హుంకరిస్తున్న బీజేపీ ఆశించిన స్థాయి ప్రజా మద్దతును కూడగట్టలేకపోయింది. మొత్తంగా కాంగ్రెస్ తనకు తిరుగులేదని నిరూపించింది.

# చిట్యాలలో ట్రాన్స్‌జెండర్ శ్వేత సుధాకర్ విజయం

**నల్లగొండ, ఫిబ్రవరి 13 :** రాష్ట్రంలో రెండు కార్పోరేషన్‌లు, 116 మున్ని పాలిటీలకు ఇటీవల పోలింగ్ జరిగింది. ఇవాళ కౌంటింగ్ నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల ఫలితాల్లో ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. నల్గొండ జిల్లాలోని చిట్యాల మున్సిపాలిటీలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన ఓ ట్రాన్స్‌జెండర్ విజయం సాధించారు. ట్రాన్స్‌జెండర్ శ్వేత సుధాకర్ చిట్యాల మున్సిపాలిటీలోని 1వ వార్డు నుంచి బరిలో దిగారు. ఎన్నికల ప్రచారంలో శ్వేత సుధాకర్ వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా సుధాకర్ ఇచ్చిన హామీలు ఓటర్లను ఆకట్టుకున్నాయి. దాంతో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ అభ్యర్థులను కాదని ఓటర్లు శ్వేత సుధాకర్‌ను గెలిపించుకున్నారు.



# కాశ్మీర్‌తో కలిపి భారత్ మ్యాప్

## పాక్ గగ్గోలుతో తొలగించిన అమెరికా

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 13 :** భారత్‌తో ట్రేడ్‌డీల్‌కు అంగీకారం కుదిరిన వేళ.. అమెరికా వాణిజ్య ప్రతినిధి భారత్ మ్యాప్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. దీనిపై పాకిస్థాన్ గగ్గోలు పెట్టింది. చివరకు అగ్రరాజ్య అధికారులకు నచ్చజెప్పి ఆ మ్యాప్‌ను తొలగింపజేశారు. కశ్మీర్‌లోని కొంత భాగాన్ని పాకిస్థాన్ చట్టవిరుద్ధంగా ఆక్రమించింది. కశ్మీర్‌ను జీవనాడిగా చెప్తూ.. ఉగ్రవాదాన్ని ఎగదోస్తోంది. ఇలాంటి సమయంలో దాయాది పేర్కొంటున్నట్టుగా కాకుండా.. భారత్ మ్యాప్ ఉన్నది ఉన్నట్టుగా అమెరికా షేర్ చేసింది. దీన్నిచూసి తట్టుకోలేకపోయిన పాకిస్థాన్.. అమెరికా అధికారులను ఒప్పించి, దాన్ని తొలగించాలని ప్రాధేయపడటంతో వారు దానిని తొలగించారు. మ్యాప్ షేర్ చేయగానే తాము వెంటనే అగ్రరాజ్య అధికారులను సంప్రదించామని పాక్ విదేశాంగశాఖ ప్రతినిధి తాహిర్ అంద్రాబి వెల్లడించడమే ఇందుకు నిదర్శనం. కాగా.. కశ్మీర్ విషయంలో భారత్ తన వైఖరిని బలంగా వినిపిస్తోంది. ఎప్పటికీ కశ్మీర్ భారత భూభాగమేనని తేల్చిచెప్పింది. పాక్ ఆక్రమిత కశ్మీర్ లేకుండా జమ్మూకశ్మీర్ అసంపూర్ణమని గతంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. పాకిస్థాన్‌కు పీవోకే విదేశీ భూభాగం అవుతుందే తప్ప మరొకటి కాదని అన్నారు.

## చీనాబ్ నదిపై సావల్‌కోట్ ప్రాజెక్టు

### వివరాలు కోరిన పాక్ విదేశాంగ ప్రతినిధి

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 13 :** కశ్మీర్‌లో చీనాబ్ నదిపై భారత్ నిర్మించనున్న సావల్‌కోట్ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు ఇవ్వాలని పాకిస్థాన్ కోరింది. ఈ మేరకు భారత్‌కు లేఖ రాసినట్లు ఆ దేశ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి తాహిర్ వెల్లడించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సావల్‌కోట్ ప్రాజెక్టు అంశాన్ని ఇది వరకే ఇండస్ వాటర్ కమిషనర్ల స్థాయిలో చర్చించినట్లు తెలిపారు. ఇదే అంశంపై గతేడాది జులైలో పాక్ ఇండస్ వాటర్ కమిషనర్ భారత్‌కు లేఖ రాసినట్లు చెప్పిన ఆయన.. తాజాగా మ-రోసారి లేఖ రాశారని అన్నారు.'ఫిబ్రవరి 11న పాక్ ఇండస్ వాటర్ కమిషనర్, భారత్ ఇండస్ వాటర్ కమిషనర్‌కు లేఖ రాశారు. సింధు జలాల ఒప్పందం 1960 అనుసరించి సావల్‌కోట్ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను ఇవ్వాలని లేఖలో కోరారు.' అని తాహిర్ మీడియాకు వివరించారు. గతేడాది ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాక్‌పై భారత్ చర్యలకు ఉపక్రమించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే సింధు నదీ జలాల ఒప్పందం అమలును నిలిపివేసింది. చీనాబ్ నదిపై సావల్‌కోట్ జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మించాలనే ప్రతిపాదన 1980ల నుంచే ఉంది. దీనిపై పాకిస్థాన్ అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో దాదాపు 40 ఏళ్లుగా పక్కన పెట్టాల్సి వచ్చింది. అయితే, సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేయడం.. దీంతో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఎటువంటి అడ్డంకులు లేకపోవడంతో ప్రభుత్వం దీనిపై దృష్టి సారించింది. 1856 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టు నిర్మాణానికి దాదాపు రూ.22 వేల కోట్లు ఖర్చు కానున్నట్లు అంచనా. రెండు దశల్లో దీన్ని నిర్మించనున్నారు.



# జిన్నారం మున్సిపాలిటీలో భార్యాభర్తల అరుదైన విజయం

**ఈ జంట విజయంపై కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు**

**పటాన్ చెరువు, రాజముద్ర న్యూస్ :** జిన్నారం మున్సిపాలిటీ లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన కౌన్సిలర్ అభ్యర్థులు భార్యాభర్తలు ఇద్దరూ గెలుపొందడంతో కాంగ్రెస్ సంబరాలు చేసుకుంటున్నారు. కాంగ్రెస్ తరపున బరిలోకి దిగిన దంపతులు వడ్డే కృష్ణ వడ్డే లక్ష్మీ తమ వార్డుల్లో గెలుపొంది సత్తా చాటారు. 7 వ వార్డులో వడ్డే కృష్ణ 129 ఓట్ల మెజార్టీతో గెలుపొందగా,8 వ వార్డులో ఆయన భార్య లక్ష్మి 361 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఈ జంట విజయం పై కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. జిన్నారం మున్సిపాలిటీలో ఇదే వార్త సోషల్ మీడియా పరంగా చెక్కర్లు కొడుతుంది.

# గెలిచిన అభ్యర్థులు బాధ్యతగా ఉండాలి

**జిల్లా ఎస్పీ నరసింహ**



**సూర్యాపేట, రాజముద్ర న్యూస్ :** మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు బాధ్యతగా ఉండాలని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ప్రకటనలో తెలిపారు. 16వ తేది వరకు, మున్సిపాలిటీ చైర్మెన్ ఎన్నికైయ్యే వరకు ఎన్నికల నియమావళి అమలులో ఉంటుంది కావున మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలోపొందిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు చేయడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. ప్రజల తీర్పును ఎన్నికల ఫలితాలను ప్రతి ఒక్కరు గౌరవించాలని కోరారు. వార్డులో కాలనీలో ఎవరు కూడా గొడవలు పెట్టుకోకూడదని, వ్యక్తులను ఉద్దేశిస్తూ కించపరిచేలా మాట్లాడకూడదని తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియా నందు ప్రచారం చేయకూడదని కోరారు. యువత ఆదర్శంగా ఉండాలని ద్విచక్ర వాహనాలపై వేగంగా తిరుగుతూ ప్రమాదాలకు గురికాకూడదని కోరారు. గెలిచిన వారు బాధ్యతగా ఉండాలి, ఒడినవారు కృం గిపోకుండా ప్రజల అభిమానం పొంది మరో అవకాశం కోసం వేచిచూడాలి అన్నా రు. ప్రజలకు సేవలు అందించడంలో ముందుండాలి అన్నారు. మహా యజ్ఞంలా సాగిన మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణలో ప్రజల భద్రత, ఓటర్ల భద్రత పట్ల పనిచేసిన, బందోబస్తు నిర్వహించిన ప్రతి పోలీసు సిబ్బందికి ఎస్పి అభినందనలు తెలియజేశారు. పోలీసు అధికారులు సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా పనిచేసి ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కృషి చేశారని కొనియాడా రు. ఎన్నికల నిర్వహణలో సహకరించిన వివిధ శాఖల సిబ్బందికి అభినందనలు తెలిపారు అలాగే సహకరించిన ఓటర్లకు అభ్యర్థులకు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా మరింత పటిష్టంగా పనిచేసి ప్రజలకు పోలీస్ సేవలు అందిస్తామని తెలిపారు. ఎన్నికల నియమావళి ముగిసే వరకు పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కాలనీలు, వార్డుల్లో నిఘా ఉంచాలని అన్నారు. పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.



## రోడ్డు ప్రమాద బాధితులకు 'పీఎం-రాహత్'..

# రూ.1.5లక్షల నగదు రహిత చికిత్స

**న్యూఢిల్లీ :** ప్రధానమంత్రి కార్యాలయం కొత్త భవనం సేవాతీర్థ్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు పథకాలకు ఆయన ఆమోదం తెలిపారు. అందులో 'పీఎం-రాహత్' ఒకటి. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించే లక్ష్యంతో దీనిని తీసుకువచ్చారు. రూ.1.5 లక్షల మేర నగదు రహిత చికిత్స అందనుంది. నిధుల కొరత కారణంగా ప్రాణాలు కోల్పోకుండా దీని ద్వారా కాపాడుకోవ చ్చు. రోడ్డు ప్రమాద బాధితులకు గోల్డెన్ అవర్‌లో ఉచిత వైద్యం అందించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిన నేపథ్యం లో దీనిని లాంచ్ చేశారు. రోడ్డు ప్రమాద బాధితుడిని ఆసు పత్రికి తీసుకువచ్చిన వెంటనే వైద్య సేవలు ప్రారంభించాల్సి ఉంటుంది. ఒకవేళ తమవద్ద సౌకర్యాలు లేకపోతే వెంటనే మరో ఆసుపత్రికి పంపాల్సి ఉంటుంది. అందుకోసం సదరు ఆసుపత్రి వారే రవాణా సౌకర్యాలు కల్పించాలి. బాధితుడు డిశ్చార్జి అయిన తర్వాత వైద్య సేవలు అందించిన ఆసుపత్రి అందుకు సంబంధించిన బిల్లును ప్యాకేజీకి అనుగుణంగా పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ప్రమాదం జరిగిన నాటి నుంచి ఏడు రోజుల వరకు ఈ సేవలు పొందొచ్చని గతంలో కేంద్రప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసింది. మరోవైపు లక్‌పతీదీదీల సంఖ్యను మార్చి 2029 నాటికి రెట్టింపు చేసేలా కేంద్రం లక్ష్యం విధించుకుంది. ఇప్పటివరకు 3 కోట్లుగా ఉన్న టార్గెట్‌ను ఆరు కోట్లకు పెంచారు. వ్యవసాయ మౌలిక సదుపాయాలను మెరుగుపర్చేందుకు నిధులను రూ.2 లక్షల కోట్లకు పెంచారు. దేశ స్టార్టప్ వ్యవస్థను వేగవంతం చేసేందుకు రూ.10 వేల కోట్ల నిధులు కేటాయిస్తూ మోదీ సంతకాలు చేశారు.

## పారిశుధ్య నిర్వహణపై

# కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

**కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి**

- ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ జరగాలి.. దోమల నివారణకు చర్యలు ముమ్మరం చేయాలి
- సమీక్ష సమావేశంలో పాల్గొన్న అడిషనల్ కమీషనర్ రఘు ప్రసాద్, డిప్యూటీ కమిషనర్లు, పలువురు అధికారులు




**మల్కాజ్గిరి, రాజముద్ర న్యూస్:** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ ను పారిశుధ్య విభాగంలో అగ్రస్థానంలో నిలబెట్టేందుకు శాయశక్తులా కృషి చేయాలని కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. ఈ మేరకు శుక్రవారం తార్నాకలోని మల్కాజ్గిరి నగరపాలక సంస్థ కార్యాలయంలో పారిశుధ్య నిర్వహణపై అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. నగర పారిశుధ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంపై మున్సిపల్ కమిషనర్ వినయ్



కృష్ణారెడ్డి అధికారులతో లోతైన సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరంలోని ప్రతి గల్లీ, ప్రతి ఇల్లు శుభ్రంగా ఉండాలనే లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని ఆదేశించారు. ముఖ్యంగా ఇంటింటి నుండి చెత్త సేకరణ (డోర్-టు-డోర్ కలెక్షన్) వంద శాతం పూర్తి కావాలని, ఏ ఒక్క నివాసం కూడా విడిచిపెట్టరాదని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో ఎక్కడైనా లోపాలు కనిపిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చెత్త సేకరణకు వినియోగించే వాహనాల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు. ఇందుకోసం జిపిఎస్ సాంకేతికతను సమ-ర్థవంతంగా వాడుకోవాలని, వాహనాలు నిర్ణీత రూట్లలో వెళ్తున్నాయా లేదా అన్నది ప్రతిరోజూ తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పారిశుధ్య కార్మికుల హాజరు శాతంపై ప్రత్యేక నిఘా ఉంచాలని, విధుల్లో ఎవరైనా అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. రాంకీ సంస్థ ప్రతినిధులు తమకు కేటాయించిన బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, వాహనాల కొరత లేకుండా చూడాలని పేర్కొన్నారు. నగరంలో పెరుగుతున్న దోమల బెడదను అరికట్టేందుకు తక్షణమే యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కమిషనర్ దిశానిర్దేశం చేశారు. మురుగు కాల్వల్లో పేరుకుపోయిన పూడికను తక్షణమే తొలగించాలని, ఫాగింగ్, యాంటీ లార్వా కార్యకలాపాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుధ్య నిర్వహణలో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులను కోరారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో ఏ ఇ లు, డి ఈ లు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సి ఎన్ రఘుప్రసాద్, జాయింట్ కమిషనర్ మోహన్ రెడ్డి, బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఏ శైలజ, ఘట్కేసర్ డిప్యూటీ కమిషనర్ వాణిరెడ్డి, పలువురు డి ఈ లు, ఏ ఇ లు, రాంకీ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ ప్రదేశాలలో

# వ్యర్థాలను వేయొద్దు

**కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి**

- నాగోల్ సర్కిల్ పరిధిలోని శ్రీ సాయి నగర్ రోడ్ నంబర్ 2లో చెత్త నిల్వ కేంద్రాల తొలగింపు



**నాగోల్, రాజముద్ర న్యూస్:** మల్కాజ్గిరి నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని జోన్లలో, సర్కిల్లలో ఖాళీ ప్రదేశాలలో, రోడ్ల కూడళ్లలో, చెత్త వ్యర్థాలను వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం ఎల్బీనగర్ జోన్ పరిధిలోని నాగోల్ సర్కిల్ శ్రీ సాయి నగర్ కాలనీలో డిప్యూటీ కమిషనర్, పలువురు పారిశుధ్య అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నగరంలోని రహదారులు, ఖాళీ స్థలాల్లో అడ్డగోలుగా చెత్త వేసే ప్రాంతాలను (జీవీపీ) పూర్తిగా నిర్మూలించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి




చర్యలు చేపట్టారు. ఎల్బీనగర్ జోన్ పరిధిలోని నాగోల్ సర్కిల్ శ్రీ సాయి నగర్ రోడ్ నంబర్ 2 లో పేరుకుపోయిన వ్యర్థాలను జోనల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి పరిశీలించారు. వీధి మూలలు, నడిచే దారులు, ఖాళీ ప్రదేశాల్లో చెత్తను పారవేయడం వల్ల ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లడమే కాకుండా పర్యావరణం దెబ్బతింటోందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ఇలాంటి ప్రాంతాలను గుర్తించి, అక్కడి వ్యర్థాలను పూర్తిగా తొలగించారు. అనంతరం ఆయా ప్రదేశాల్లో క్రిమిసంహారక మందులను చల్లి శుభ్రం చేశారు. మళ్లీ అక్కడ చెత్త వేయకుండా నిరంతరం నిఘా ఉంచాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. నగరాన్ని అందంగా, ఆరోగ్యంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలని, చెత్తను వీధుల్లో వేయకుండా కేవలం మున్సిపల్ వాహనాలకే అందించాలని అధికారులు కోరారు. నిబంధనలు ఉల్లంఘించి బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను పారవేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాగోల్ డిప్యూటీ కమిషనర్, ఇతర అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇస్నాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ పదవి

# ఏ పార్టీని వరించేది?

**కీలకం కానున్న స్వతంత్ర కౌన్సిలర్‌ల ఓటింగ్**



**పటాన్ చెరువు, రాజముద్ర న్యూస్ :** నియోజకవర్గం పరిధిలోని ఇస్నాపూర్ మున్సిపల్ ఎన్నికలలో ఫలితాలు ఏ పార్టీకి మెజార్టీ స్థానాలు దక్కకపోవడంతో బి ఆర్ ఎస్ కాంగ్రెస్ పార్టీలు స్వతంత్ర కౌన్సిలర్లతో మంథనాలు జరుపుతున్నట్లు సమాచారం. ఇస్నాపూర్ మున్సిపాలిటీలో మొత్తం వార్డుల సంఖ్య -26

బిఆర్ఎస్-12
కాంగ్రెస్-10
స్వతంత్రులు-4 గెలుపొందారు.

మొత్తం 26 వార్డులలో ఏ పార్టీ నుంచి ఎవరు గెలిచారు అన్న సమాచారం ఈ విదంగా..

1 వార్డు మమత (టిఆర్ఎస్)
2 వార్డు పడమటి నర్మదా (స్వతంత్ర)
3. వార్డు కంజర్ల శ్రావణి (కాంగ్రెస్)
4. వార్డు నీలం కవిత (కాంగ్రెస్)
5. జ్యోతి (కాంగ్రెస్)
6. వార్డు బ్యాగరి వెంకటేష్ (టిఆర్ఎస్)
7. వార్డు తలారి లలిత ఆంజనేయులు (టిఆర్ఎస్)
8. వార్డు పట్లోళ్ల మాధవి నరేందర్ రెడ్డి (కాంగ్రెస్)
9. వార్డు దస్తగిరి (స్వతంత్ర)
10. వార్డు ఎల్లకొండ రాజుల రెడ్డి (స్వతంత్ర)
11. వార్డు సుల్తాన్ పురం ఈశ్వరమ్మ (టిఆర్ఎస్)
12. వార్డు కిషోర్ రెడ్డి (టిఆర్ఎస్)
13. వార్డు లక్ష్మీ నరసింహారెడ్డి (స్వతంత్రులు)
14. వార్డు మంజుల (టిఆర్ఎస్)
15. వార్డు కుమ్మరి నారాయణదాసు (కాంగ్రెస్)
16. వార్డు శరత్ చంద్రారెడ్డి (కాంగ్రెస్)
17. వార్డు వెంకటేష్ (కాంగ్రెస్)
18. వార్డు మన్నే రాఘవేంద్ర (కాంగ్రెస్)
19. వార్డు నవీన్ రెడ్డి (టిఆర్ఎస్)
20. వార్డు మోతె సుమలత (టిఆర్ఎస్)
21. వార్డు బూరి గారి నరేందర్ రెడ్డి (టిఆర్ఎస్)
22. వార్డు మల్లీశ్వరి (కాంగ్రెస్)
23. వార్డు బేగరి పాండు (టిఆర్ఎస్)
24. వార్డు మల్లేశ్వరి (కాంగ్రెస్)
25. వార్డు అబ్బు గారి సందీప్ (కాంగ్రెస్)
26. వార్డు వడ్డే గద్దె రాజు ( టిఆర్ఎస్ )

ఇక్కడ గెలిచిన నలుగురు స్వతంత్ర కౌన్సిలర్ లు ఓటింగ్ విషయంలో కీలకం కానున్నారు.




## సూర్యాపేట మున్సిపాలిటీ

# కాంగ్రెస్ కైవసం

**సూర్యాపేట,రాజముద్ర న్యూస్ :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు వెల్లడించారు సూర్యాపేట మున్సిపాలిటీలో 48 వార్డులకు ఎన్నికలు నిర్వహించగా 31 వార్డులలో కాంగ్రెస్ విజయ డంకా మోగించింది.బిఆర్ఎస్ 11 వార్డుల్లో విజయం సాధించింది బిజెపి 1 వార్డులో, స్వాతంత్ర అభ్యర్థులు 5 వార్డుల్లో విజయం సాధించారు.

సూర్యాపేట మున్సిపాలిటీ ఎన్నికలు గెలుపొందిన అభ్యర్థులు పార్టీల వారీగా వివరాలు..

**కాంగ్రెస్ పార్టీ - (మొత్తం: 31)**

వార్డు 1 - బానోతు సైదులు
వార్డు 2 - తన్వీర్ హుస్సేన్ సయ్యద్
వార్డు 6 - చిలుముల సునీల్ రెడ్డి
వార్డు 9 - బండారు మంగమ్మ
వార్డు 10 - వెంకటి శేఖర్ రెడ్డి
వార్డు 12 - కోడి నాగరాజు
వార్డు 13 - భూక్య కౌసల్య
వార్డు 15 - పిల్లల భవాని
వార్డు 16 - షేక్ జహీర్
వార్డు 17 - బైరబోయిన శ్రీదేవి
వార్డు 18 - వూర రామమూర్తి
వార్డు 20 - చెంచల మణిలత
వార్డు 21 - వీణ బోలగాని
వార్డు 22 - యెల్గూరి అలివేలు
వార్డు 23 - వాల్దాసు లక్ష్మి
వార్డు 26 - పొలగాని మాధవి
వార్డు 28 - విజయ్ కుమార్ సంద్రపాటి
వార్డు 29 - రాపర్తి భవాని
వార్డు 30 - నామ అరుణ
వార్డు 31 - దిలీప్ కొండపల్లి
వార్డు 32 - కుంభం రాజేంద్రప్రసాద్
వార్డు 33 - నాగుల శ్రీనివాస్
వార్డు 35 - జ్యోతి శ్రీ విద్య
వార్డు 36 - షేక్ మంసూర్‌బీ
వార్డు 37 - బైరు శైలేందర్ గౌడ్
వార్డు 40 - కొనతం రాజేష్ రెడ్డి
వార్డు 41 - షఫీయుల్లా ఎం.డి
వార్డు 44 - గుణగంటి హేమ
**వార్డు 46 - మొరిశెట్టి నివేదిత (మున్సిపల్ చైర్మన్)**
వార్డు 47 - కుమ్మరికుంట్ల వేణుగోపాల్
వార్డు 48 - వెలుగు వెంకన్న

**బిఆర్ఎస్ (మొత్తం: 11)**

వార్డు 3 - పడిదల సైదులు
వార్డు 4 - భూక్య జ్యోతి.
వార్డు 5 - విజయ దరవత్
వార్డు 7 - ఏడా ప్రవీణ్
వార్డు 8 - ఇంధు శ్రీ పోతురాజు
వార్డు 14 - గాలి సాయి కిరణ్
వార్డు 34 - తాహెర్ బిన్ మన్సూర్
వార్డు 39 - దంతాల సాయి ప్రియా
వార్డు 42 - అంగిరేకుల నాగార్జున
వార్డు 43 - బతుల ఝాన్సీ లక్ష్మి
వార్డు 45 - గందూరి పావని

**బిజెపి -(మొత్తం: 1)**

వార్డు 19 - పిడమర్తి కీర్తి.

**స్వతంత్రులు (మొత్తం: 5)**

వార్డు 11 - ఏల్గూరి ఇందిరా
వార్డు 24 - మన్నెం అరుణ
వార్డు 25 - కోడి శిరీష
వార్డు 27 - చిరివెల్ల లక్ష్మి కాంతమ్మ
వార్డు 38 - గందూరి రమేష్



## కరేబియన్ సముద్రం నుంచి ఇరాన్ దిశగా అమెరికా యుద్ధ నౌకలు

**యూఎస్ :** అమెరికా–ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతోన్న నేపథ్యంలో ఆ దేశంపై చర్యలకు అమెరికా సిద్ధమవుతోంది. ఇందులోభాగంగా ఇప్పటికే భారీస్థాయిలో అమెరికా సైన్యం ఇరాన్‌ను చుట్టుముట్టింది. తాజాగా అమెరికా విమాన వాహక నౌక యూఎస్ఎస్ జెరాల్డ్ ఆర్ ఫోర్డ్ కరేబియన్ సముద్రం నుంచి ఇరాన్ వైపు కదిలినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. మే ప్రారంభం వరకు ఈ నౌక అక్కడే ఉండనున్నట్లు న్యూయార్క్ టైమ్స్ నివేదించింది. ఇరాన్ పాలకులపై ఒత్తిడి పెంచేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే అగ్రరాజ్యానికి చెందిన యుద్ధ విమాన వాహక నౌక యూఎస్–ఎస్ అబ్రహం లింకన్‌ను పశ్చిమాసియాకు తరలించారు. తాజాగా జెరాల్డ్ ఆర్ ఫోర్డ్‌తో పాటు యూఎస్ఎస్ ఫ్రాంక్ ఈ పీటర్సన్ జూనియర్, యూఎస్ఎస్ స్ప్రూయాన్స్ డెస్ట్రాయర్లు, యూఎస్ఎస్ మిషెల్ మార్ఫీలను ఇరాన్ వైపు తరలిస్తుండడంతో అమెరికా ఏ క్షణాన దాడి చేస్తుందోనన్న భయాందోళనలు నెలకొన్నాయి. ఇటీవల అమెరికా వెనెజువెలాపై దాడి చేసి, మదురోను బంధించిన సమయంలోనూ యూఎస్ఎస్ జెరాల్డ్ ఆర్ ఫోర్డ్ విమాన వాహక నౌక నుంచే యుద్ధ విమానాలు దాడిలో పాల్గొన్నట్లు పలు నివేదికలు వెల్లడించాయి. ఒమన్ వేదికగా ఇరాన్, అమెరికా మధ్య పరోక్ష చర్చలు జరుగుతున్నాయి. ఒకవేళ ఈ చర్చలు విఫలమైతే దాడులకు దిగుతామని అగ్రరాజ్యం సంకేతాలిచ్చింది. ఈ నేపథ్యంలో యూఎస్ విమాన వాహక నౌక ఇరాన్ దిశగా కదలుతుండడం పశ్చిమాసియాలో ఆందోళనలు లేవనెత్తుతోంది.



## చైనా సైనిక అధికారులే లక్ష్యంగా సీఐఏ వల

**చైనా :** చైనాలో జిన్‌పింగ్ ప్రభుత్వం సైన్యంలో చేపడుతోన్న ప్రక్షాళనను అమెరికా అవకాశంగా మార్చుకోవాలని చూస్తోంది. అవినీతికి పాల్పడేవారిపై చైనా కఠిన చర్యలు తీసుకుంటోంది. అంతేగాకుండా రాజకీయ విధేయత చూపకుండా.. వ్యతిరేకంగా గళం విప్పుతున్నవారిని అణచి వేసే చర్యలు చేపడుతున్నట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో చైనా అధికారులే లక్ష్యంగా అమెరికా నిఘా సంస్థ సీఐఏ వల విసురుతోంది. మాండరిన్ భాషలో ఒక రిక్రూట్‌మెంట్ వీడియోను విడుదల చేసింది. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఆ వీడియోలో ఒక వర్చువల్ చైనా అధికారి మాట్లాడుతున్నట్టుగా ఉంది. అతడు దేశంలోని పరిస్థితుల పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తంచేశాడు. "మన నాయకులు వారి ప్రయోజనాలను కాపాడుకోవడంపైనే దృష్టిపెడతారు. విలువలకు కట్టుబడి ఉండటానికి, నా కుటుంబానికి మెరుగైన జీవితం కోసం సీఐఏను సంప్రదించాను" అని పేర్కొన్నాడు. ఆ నిఘా సంస్థ డైరెక్టర్ మాట్లాడుతూ.. చైనా అధికారులు, పౌరులకు మెరుగైన భవిష్యత్ కోసం అవకాశాలు అందిస్తూనే ఉంటామని పేర్కొన్నారు. చైనాలో గూఢచారులను నియమించుకునేందుకు అమెరికా ఈ ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ఇటీవల చైనాలో అత్యంత శక్తిమంతమైన సైనికాధికారి పదవి కోల్పోయారు. అవినీతితో పాటు కీలకమైన అణ్వాయుధాల రహస్యాలను అగ్రరాజ్యానికి లీక్ చేశారన్న ఆరోపణలు రావడంతో ఆయనపై దర్యాప్తు జరుగుతోంది. మరో జనరల్ లియు జెన్లీని కూడా ప్రభుత్వం తొలగించింది. కొన్నేళ్లుగా చైనా జనరళ్లు ఏదో ఒక వివాదంలో చిక్కుకొని పదవులు కోల్పోతున్నారు. అంతకుముందు మావో జెడాంగ్ హయాంలో ఇలాంటి ప్రక్షాళనలు చోటుచేసుకున్నాయి. కాగా.. ఈ వీడియోపై చైనా తీవ్రంగా స్పందించే అవకాశాలున్నాయి.



## ఎన్నికల ముందు.. మహిళల ఖాతాల్లో రూ.5వేలు

**తమిళనాడు :** తమిళనాడు శాసనసభకు ఏప్రిల్ నెలలో ఎన్నికలు జరగనున్నట్లు ప్రచారం జరుగుతోన్న నేపథ్యంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ మహిళలకు గుడ్ న్యూస్ చెప్పారు. కలైంగర్ పథకం కింద ఒక్కొక్కరికి రూ.5,000 చొప్పున రాష్ట్రంలోని 1.3 కోట్ల మంది మహిళల ఖాతాల్లో డబ్బు జమ చేసినట్లు ప్రకటించారు. ఈ మొత్తంలో రూ.2,000 సమ్మర్ స్పెషల్ అని పేర్కొన్నారు. ప్రతినెలా మహిళలకు అందించే రూ.1000 ఆర్థిక సహాయాన్ని ముందుగానే అందించినట్లు తెలిపారు. ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలలలో స్త్రీలకు ఇవ్వాల్సిన రూ.3 వేలకు మరో రూ.2000 కలిపి మొత్తం రూ.5వేలు మహిళల ఖతాలలో జమ చేసినట్లు స్టాలిన్ తెలిపారు. మహిళలకు ఆర్థిక మద్దతు, సంక్షేమం, సాధికారత, స్వయంఉపాధి కల్పించడం ఈ పథకం ఉద్దేశమన్నారు. ఎన్నికల పేరుతో కొందరు ఈ పథకాన్ని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా తాను మాత్రం ఈ విషయంలో వెనక్కి తగ్గనని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగాలంటే త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీకి మద్దతివ్వాలని మహిళలను అభ్యర్థించారు

## బంగ్లాదేశ్ ఎన్నికలు.. బీఎన్‌పీ విజయం



**ఢాకా :** బంగ్లాదేశ్ పార్లమెంటు ఎన్నికల్లో బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీ (బీఎన్‌పీ) విజయం సాధించింది. మొత్తం 299 పార్లమెంటు స్థానాలకు జరిగిన పోలింగ్‌లో మిత్రపక్షాలతో కలిపి 212 స్థానాల్లో విజయం సాధించినట్లు పార్టీ ప్రకటించింది. ఈ క్రమంలో బీఎన్‌పీ నేత తారిఖ్ రహ్మాన్ నేతృత్వంలో ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతున్నట్లు వెల్లడించింది. జమాత్–ఏ–ఇస్లామీ పార్టీ 70 సీట్లు గెలుచుకుంది. ఇతర పార్టీలు, స్వతంత్రులు మిగిలిన స్థానాలు గెలుచుకున్నారు. ఈ ఎన్నికల కు సంబంధించిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఇంకా కొనసాగు తోంది. ఎన్నికల ఫలితాలపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మెజార్టీ మార్క్‌ను బీఎన్‌పీ దాటేసింది. ఇక, ఈ ఎన్నికల్లో తారిఖ్ రహ్మాన్ ఢాకా–17, బోగ్రా–6 స్థానాల నుంచి బరిలోకి దిగారు. ఈ రెండు చోట్ల కూడా ఆయన విజయం సాధించారు. ఎన్నికలకు కొన్ని రోజుల ముందే రహ్మాన్ తల్లి ఖాలిదా మరణించిన సంగతి తె లిసిందే. దీంతో ఎన్నికల విజయోత్సవాలను వాయిదా వేయా లని రహ్మాన్ పార్టీ కార్యకర్తలను అభ్యర్థించారు. సాధారణ ప్రార్థనలు మాత్రమే నిర్వహించాలని పిలుపునిచ్చారు.

## ప్రజల విశ్వాసానికి చిహ్నం

### బంగ్లా ఫలితాలపై మోదీ పోస్ట్



**న్యూఢిల్లీ :** బంగ్లాదేశ్ పార్లమెంట్ ఎన్నికల్లో తారిఖ్ రహ్మాన్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీ (బీఎన్‌పీ) విజయం సాధించింది. ఈ ఫలితాలపై భారత ప్రధాని నరేంద్రమోదీ స్పందిస్తూ రహ్మాన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. బంగ్లాలో ప్రజాస్వామ్యయుత ప్రభుత్వానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని మోదీ హామీ ఇచ్చారు. "బంగ్లాదేశ్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఎన్‌పీని ఘన విజయం దిశగా నడిపించిన తారిఖ్ రహ్మాన్‌కు అభినందనలు. మీ నాయకత్వంపై బంగ్లా ప్రజల విశ్వాసానికి ఈ గెలుపు నిదర్శనం. ప్రజాస్వామ్య, ప్రగతిశీల సమ్మిళిత బంగ్లాదేశ్‌కు భారత్ ఎల్లప్పుడూ మద్దతుగా నిలుస్తుంది. ఇరుదేశాల మధ్య సంబంధాల బలోపేతం, ఉమ్మడి లక్ష్యాలపై ముందుకు వెళ్లేందుకు మీతో (తారిఖ్ నేతృత్వంలోని ప్రభుత్వం) కలిసి పనిచేసేందుకు ఎదురుచూస్తున్నాం" అని ప్రధాని మోదీ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. 299 పార్లమెంట్ స్థానాలు ఉన్న బంగ్లాదేశ్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలంటే 150 మంది సభ్యుల సంఖ్యాబలం అవసరం. తాజా ఎన్నికల ఫలితాల్లో 212 స్థానాల్లో విజయం సాధించినట్లు బీఎన్‌పీ ప్రకటించింది. 70 సీట్లకు పరిమితమైన జమాత్–ఏ–ఇస్లామీ పార్టీ ఓటమిని అంగీకరించింది. బీఎన్‌పీ నాయకుడు తారిఖ్ రహ్మాన్ తదుపరి ప్రధానిగా బాధ్యతలు చేపట్టేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. అవినీతి కేసుల నేపథ్యంలో 17 ఏళ్ల క్రితం దేశం నుంచి వెళ్లిపోయిన రహ్మాన్ ఇటీవలే బంగ్లాదేశ్‌కు తిరిగొచ్చిన సంగతి తెలిసిందే. తల్లి జియా ఖాలిదా మరణంతో పార్టీ పగ్గాలను అందుకున్న ఆయన.. తాజా ఎన్నికల్లో బీఎన్‌పీని విజయం దిశగా నడిపించారు. దీంతో రెండు దశాబ్దాల తర్వాత ఈ పార్టీ మళ్లీ అధికారం లోకి రానుంది. ఇదిలాఉండగా.. బీఎన్‌పీ విజయంతో భారత్–బంగ్లా బంధం మళ్లీ బలపడే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈ పార్టీతో భారత్‌కు చెప్పుకోదగ్గ స్థాయిలో సంబంధాలు లేకపోయినా.. దాన్నొక ప్రజాస్వామ్య పార్టీగా చూస్తోంది. ఆ పార్టీతో సంబంధాలు పునరుద్ధరించుకునే సంకేతాలు ఇటీవల కాలంలో కన్పిస్తున్నాయి. రహ్మాన్ తల్లి జియా ఖాలిదా ఆ మధ్య తీవ్ర అనారోగ్యానికి గురికాగా.. ప్రధాని మోదీ నాడు ఆందోళన వ్యక్తం చేశారు. బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతుండంతో ఇరుదేశాల మధ్య దౌత్యపరమైన విభేదాలు వచ్చిన సంగతి తెలిసిందే.

## నెహ్రూ 'పంచశీల ఒప్పందం' అందుకే చేసుకుని ఉంటారు : సీడీఎస్

**న్యూఢిల్లీ :** స్వాతంత్ర్యం తర్వాత భారత్–చైనా సంబంధాల గురించి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. సరిహద్దుల్లో శాంతి, స్థిరత్వం కోసమే అప్పటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ 1954లో పంచశీల ఒప్పందం చేసుకొని ఉంటారన్నారు. దేహ్రాదూన్‌లో ఓ కార్యక్రమంలో పాల్గొన్న సీడీఎస్.. భారత్–చైనా చారిత్రక సంబంధాలపై ప్రసంగించారు. ఆ ఒప్పందంలో భాగంగానే టిబెట్‌ను చైనాలో భాగమని భారత్ గుర్తించిందన్నారు. "బ్రిటిషర్లు వెళ్లిపోయిన తర్వాత.. సరిహద్దు ప్రాంతాలను నిర్ణయించుకునే అవకాశం భారత్‌కు వచ్చింది. తూర్పున మెక్‌మోహన్ రేఖ, లద్దాఖ్‌లోని ప్రాంతాల గురించి నెహ్రూకు అవగాహన ఉండి ఉండొచ్చు. కానీ, దీని (టిబెట్ సరిహద్దు ప్రాంతంలో)పై కాదు. అందుకే ఆయన చైనాతో పంచశీల ఒప్పందంపై ముందుకెళ్లారని భావిస్తున్నా. ఇదే చైనీయుల విషయానికొస్తే.. టిబెట్ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని వారు సరిహద్దుల నుంచి లాసా (టిబెట్‌లోని నగరం), షిన్‌జియాంగ్‌లకు వెళ్లిపోయారు. ఈ ప్రత్యేక ప్రాంతం రెండు దేశాలకు ఎంతో ముఖ్యమైనదిగా మారింది. అందుకే చైనీయులు ఇక్కడ స్థిరత్వాన్ని కోరుకున్నారు. ఆ సమయంలో భారత్ కూడా చైనాతో మంచి సంబంధాలు కొనసాగించాలని భావించింది. ఈ క్రమంలోనే 1954లో టిబెట్‌ను చైనాలో భాగంగా గుర్తించింది.

## గుర్రపు డెక్క నిర్మూలనకు శాశ్వత పరిష్కారం

- పీర్జాదిగూడ చెరువులలో గుర్రపు డెక్క తొలగింపు, దోమల నివారణకు అధికారుల చర్యలు
- బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎ. శైలజ కు కృతజ్ఞతలు తెలిపిన తుంగతుర్తి రవి



**పీర్జాదిగూడ, రాజముద్ర న్యూస్:** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్, బోడుప్పల్ సర్కిల్ పీర్జాదిగూడ డివిజన్ పరిధిలోని స్థానిక చెరువులలో చాలా కాలంగా పేరుకుపోయిన గుర్రపు డెక్క తొలగింపు పనులను అధికారులు ముమ్మరంగా చేపట్టారు. ఈ గుర్రపు డెక్క కారణంగా దోమల పెరుగుదల విపరీతంగా పెరిగి, పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్న ఫిర్యాదులపై మల్కాజ్గిరి నగరపాలక సంస్థ యంత్రాంగం తక్షణమే స్పందించింది. ప్రజల విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకొని, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ఎ. శైలజ, డి ఈ ఈ జాహ్నవి అధికారుల చొరవతో, యంత్రాల సహాయంతో చెరువులను శుభ్రం చేసే పనులు ప్రారంభమయ్యాయి. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం అయిన తర్వాత మొదటి టెండర్ ద్వారా ఈ పారిశుధ్య పనులను చేపట్టడం ఒక ముఖ్యమైన ముందడుగుగా భావిస్తున్నారు. ఈ చర్య ద్వారా నీటి ప్రవాహం మెరుగుపడటమే కాకుండా, దోమల సంతతిని అరికట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటం సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి మాట్లాడుతూ.. గుర్రపు డెక్క నివారణకు సహకరించిన డిప్యూటీ కమిషనర్ శైలజ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జాహ్నవి, మాజీ మేయర్ కు, మాజీ కార్పొరేటర్లకు, ఇతర ప్రజాప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. చెరువులలో పేరుకుపోయిన గుర్రపు డెక్కను పూర్తిస్థాయిలో తొలగించడం వల్ల స్థానికులకు దోమల బాధ తప్పుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ప్రతి సంవత్సరం ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా గుర్రపు డెక్క నివారణకు చర్యలు తీసుకునేలా టెండర్ నిర్వహించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. చెరువు లో నుండి తీసిన వ్యర్థాలను వెంటనే చెరువు పరిసర ప్రాంతంలో కాకుండా నగరానికి దూరంగా తరలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందితో పాటు పలువురు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.






## ఇంకా నిర్ణయం తీసుకోలేదు..

### ట్రంప్ గాజా శాంతిమండలిపై భారత్


**న్యూఢిల్లీ :** గాజా పునర్నిర్మాణం కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'శాంతి మండలి'ని ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగం కావాలని భారత్‌కు ఇప్పటికే ఆహ్వానం అందింది. అయితే ఈ ప్రతిపాదనపై తాము ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తాజాగా భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. ఈ బోర్డులో భాగం కావాలని అమెరికా ప్రభుత్వం నుంచి భారత్‌కు ఆహ్వానం అందిందని, అయితే ఈ ప్రతిపాదనను పరిశీలిస్తున్నామని, దీనిపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. ఈ బోర్డుకు సంబంధించి ఫిబ్రవరి 19న జరిగే తొలి సమావేశానికి భారత్ హాజరవుతుందా, లేదా అన్నదానిపై మాత్రం స్పష్టత లేదన్నారు. ఈ సందర్భంగా పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వం కోసం చేసే ప్రయత్నాలకు తాము నిరంతరం మద్దతు ఇస్తున్నామని పునరుద్ఘాటించారు. గాజాతో సహా మొత్తం ప్రాంతంలో శాశ్వత శాంతికి మార్గం సుగమం చేసే అన్ని కార్యక్రమాలను ప్రధాని మోదీ స్వాగతించారన్నారు. ఇక, స్విట్జర్లాండ్‌లోని దావోస్ వేదికగా గత నెలలో ట్రంప్ ఈ శాంతిమండలిని ప్రారంభించారు. గాజాలో శాంతి నెలకొల్పేందుకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన ఈ మండలికి ట్రంప్ ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ప్రధాని మోదీ రాజకీయ జీవితంపై గతంలో ట్రంప్ చేసిన వ్యాఖ్యల వీడియో తాజాగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. దీనిపై రణధీర్ జైస్వాల్ స్పందించారు. 'నేను ఆ వీడియో చూడలేదు. అయితే ఆ వీడియో నిజంగా ఉంటే.. అది నిజమైనా, అబద్ధమైనా దానిపై తగిన చర్యలు తీసుకుంటాము' అని అన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడంపై గతేడాది భారత్‌పై ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో అధ్యక్షుడు వైట్‌హౌస్‌లో మాట్లాడుతూ.. ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి అని ప్రశంసిస్తూనే.. 'ఆయన రాజకీయ భవిష్యత్తును నాశనం చేయడం ఇష్టం లేదు' అని వ్యాఖ్యానించారు. తాజాగా భారత్–అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరిన నేపథ్యంలో ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతుండటం గమనార్హం.



## పీఎంఓ కొత్త భవనం 'సేవా తీర్థ్' ప్రారంభం

**న్యూఢిల్లీ :** ప్రధానమంత్రి కార్యాలయం కొత్త భవనం 'సేవా తీర్థ్'ను ప్రధాని మోదీ ప్రారంభించారు. స్వాతంత్ర్యానంతరం తొలిసారిగా పీఎంఓ కార్యాలయం కొత్త భవనంలోకి మారడం విశేషం. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రూ.100 ప్రత్యేక నాణేన్ని విడుదల చేశారు. ఇకనుంచి ఈ అత్యాధునిక వసతులున్న భవనం నుంచే ప్రధాని మోదీ కార్యకలాపాలు కొనసాగించనున్నారు. 'సేవా తీర్థ్'తోపాటు పలు కీలక మంత్రిత్వ శాఖలున్న కర్తవ్య భవన్ 1, 2 లను ప్రధాని మోదీ అధికారికంగా ప్రారంభించారు. ప్రస్తుతమున్న పలు మంత్రిత్వ శాఖల భవనాలు, కార్యాలయాలు పాతవి కావడంతో రోజువారీ కార్యకలాపాలకు ఇబ్బందిగా మారుతోంది. దీంతో సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో భాగంగా అత్యాధునిక వసతులతో కొత్త భవనాల నిర్మాణం జరిగింది. ఇప్పటి వరకు వేర్వేరు చోట్ల ఉన్న పీఎంఓ, జాతీయ భద్రతా మండలి కార్యాలయం, కేబినెట్ సెక్రటేరియట్‌లను ఇప్పుడు ఒకే ప్రాంగణంలోకి మార్చనున్నారు. కర్తవ్యభవన్ 1, 2లోకి న్యాయ, రక్షణ, ఆర్థిక, వైద్య ఆరోగ్య, వ్యవసాయం వంటి కీలక మంత్రిత్వ శాఖలను తరలించనున్నట్లు సమాచారం.

## మాకు దోపిడీల్లోనూ అనుభవం లేదు: విజయ్



**తమిళనాడు :** ఎన్నికల ప్రకటనకు ముందే తమిళనాడు రాజకీయాలు రసవత్తరంగా మారాయి. టీవీకే పార్టీకి రాజకీయాల్లో అనుభవం లేదంటూ ప్రత్యర్థుల నుంచి వస్తున్న విమర్శలపై నటుడు, ఆ పార్టీ అధినేత విజయ్ గట్టి కౌంటర్ ఇచ్చారు. తమకు దోపిడీల్లోనూ అనుభవం లేదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా అధికార డీఎంకేపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సేలంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో విజయ్ మాట్లాడారు. 'నా ఓటు.. నా హక్కు. ఎవరూ దాన్ని కొనలేరు' అంటూ ప్రతిజ్ఞ చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 'ఎన్నికల సమయంలో అనేక మంది వచ్చి మీకు వేల రూపాయలు ఇస్తా రు. అది మీ డబ్బే.. దాన్ని తీసుకోండి. సొమ్ము తీసుకున్న తర్వాత.. గట్టిగా విజిల్ వేయండి' అని విజయ్ తన పార్టీ గుర్తును ప్రస్తావించారు. ఈ పోరాటం డీఎంకే, టీవీకే మధ్య ఉందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. హామీలపై ప్రభుత్వం ప్రజలకు అసత్యాలు చెబుతూనే ఉందని విమర్శించారు. రాష్ట్రంలోని మహిళలకు భద్రత ఉందంటూ సీఎం గొప్పలు చెబుతున్నారు.. మరి వారిపై నేరాలు ఎందుకు పెరుగుతున్నాయని ప్రశ్నించారు. ఈ సందర్భంగా తాను ఏ పార్టీని దెబ్బతీయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి రాలేదని, రాష్ట్ర ప్రజల కోసం మాత్రమే వచ్చానని టీవీకే అధినేత స్పష్టం చేశారు. రాజకీయాల్లో అనుభవం గురించి వచ్చిన విమర్శలపై మాట్లాడుతూ.. 'నా రాజకీయ అనుభవంపై అనేక మంది ప్రశ్నిస్తున్నారు. నన్ను ప్రశ్నించేవారికి మోసం చేయడంలోనే అనుభవం ఉంది. మాకు అందులో కూడా అనుభవం లేదు' అని కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌తో పొత్తు పనిచేయదంటూ ముఖ్యమంత్రి స్టాలిన్ గతంలో చేసిన వ్యాఖ్యలను విజయ్ ప్రస్తావించారు.

# వెనెజువెలా నుంచి చమురు..

వెనెజువెలా నుంచి ముడి చమురు కొనుగోలు చేసేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు అమెరికా నుంచి లైసెన్స్ లభించింది. దీంతో తక్కువ ధరకు చమురు దిగుమతి చేసుకునేందుకు అవకాశం లభించింది. ఇప్పటికే పలు అంతర్జాతీయ ట్రేడర్లు ఈ అనుమతి పొందగా.. తాజాగా భారత్‌కు చెందిన ప్రైవేటు సంస్థకు ఈ లైసెన్స్ వచ్చింది. అయితే, దీనిపై రిలయన్స్ నుంచి అధికారిక ప్రకటన వెలువడలేదు. వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను కొన్ని రోజుల క్రితం నిర్బంధించిన అమెరికా.. ఆ దేశంలోని చమురు రంగంపై విధించిన ఆంక్షలను సడలించింది. అక్కడి చమురును విక్రయించుకునేలా వ్యాపారులకు అనుమతి ఇచ్చింది. అయితే, 2019–20లో అమెరికా ఆంక్షలు విధించకముందు వెనెజువెలా నుంచి ముడి చమురును రిలయన్స్ కొనుగోలు చేసేది.







# చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్

## మ్యాచ్‌లకు ప్రభుత్వం పచ్చజెండా

ఆర్సీబీ అభిమానులకు కర్ణాటక ప్రభుత్వం శుభవార్త చెప్పింది. చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్‌లకు కర్ణాటక మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. టికెటింగ్, ప్రేక్షకుల నియంత్రణ, స్టేడియం యాక్సెస్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ.. జస్టిస్ జాన్ మైకెల్ డి.కున్హా నివేదికలను అమలుచేస్తామని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ అన్నారు. 'కర్ణాటక, బెంగళూరులోని క్రికెట్ ప్రేమికులకు శుభవార్త. క్రికెట్, అభిమానుల ప్రయోజనాల దృష్ట్యా, ప్రజా భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తూ.. చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్‌లు నిర్వహించడానికి అనుమతించాలని ఈరోజు మంత్రివర్గం ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. టికెటింగ్, జనసమూహ నియంత్రణ, స్టేడియం యాక్సెస్‌పై నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ.. జస్టిస్ జాన్ మైకెల్ డి కున్హా నివేదిక సిఫార్సులను అమలుచేస్తారు. బాధ్యత, జవాబుదారీతనంతో మేం ముందుకుసాగుతాం' అని ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. అంతకుముందు కర్ణాటక మంత్రి రామలింగారెడ్డి.. జస్టిస్ జాన్ మైకెల్ డి కున్హా నివేదిక సిఫార్సులను అనుసరించి, చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్‌లు నిర్వహించడానికి కర్ణాటక క్రికెట్ సంఘానికి రాష్ట్రమంత్రి వర్గం అనుమతి ఇచ్చిందని గురువారం ధ్రువీకరించారు. అయితే గరిష్ఠంగా 35,000 మంది ప్రేక్షకులనే మైదానంలోకి అనుమతిస్తారని వివరించారు. కర్ణాటక హోం మంత్రి జి.పరమేశ్వర అధ్యక్షతన విధాన సౌధలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశం తరువాత ఈ నిర్ణయం వెలువడింది. దీనికి అదనపు ప్రధాన కార్యదర్శి తుషార్ గిరి నాథ్, రాష్ట్ర డిజీపీ సలీం, బెంగళూరు నగర పోలీసు కమిషనర్ సీమంత్ కుమార్ సింగ్, కర్ణాటక క్రికెట్ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్ ప్రసాద్, ఆర్సీబీ ఆఫీస్ బేరర్లు హాజరయ్యారు. కర్ణాటక మంత్రివర్గం తీసుకున్న నిర్ణయంపై వెంకటేశ్ ప్రసాద్ ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఐపీఎల్ 2025లో ఆర్సీబీ ఛాంపియన్‌గా నిలవగా.. జూన్ 4న చిన్నస్వామి స్టేడియంలో సంబరాలు



నిర్వహించారు. అప్పుడు స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతి చెందగా.. 50 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనపై విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జాన్ మైకెల్ డి.కున్హా నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం జ్యుడీషియల్ కమిషన్ వేసిన విషయం తెలిసిందే.



## ఇప్పుడు నేను మారిపోయాను

### ఇషాన్ కిషన్

పొట్టి ప్రపంచకప్‌లో భాగంగా ఈనెల 15న కొలంబోలోని ప్రేమదాస స్టేడియం వేదికగా భారత్, పాక్ మ్యాచ్ జరగనుంది. ఈ నేపథ్యంలో అందరి చూపు విచిత్రమైన యాక్షన్‌తో బౌలింగ్ చేస్తున్న ఉస్మాన్ తారిక్‌పైనే ఉంది. అయితే అతడిని ఎదుర్కోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని టీమ్‌ఇండియా బ్యాటర్ ఇషాన్ కిషన్ అన్నాడు. నమీబియాతో మ్యాచ్ అనంతరం అతడు విలేకర్లతో మాట్లాడాడు. 'మేం ఇప్పటికే అతడి (ఉస్మాన్ తారిక్) బౌలింగ్‌ను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాం. మేం బంతిని చూస్తూ.. మా సహజసిద్ధమైన ఆటను ఆడాల్సిన సమయం వచ్చింది. మేం స్కోర్‌బోర్డ్ మీద మంచి టోటల్ ఉంచాలనుకుంటున్నాం. కొన్ని వీడియోలు చూడటంతో అతడి బౌలింగ్ మీద మాకో అవగాహన వచ్చింది' అని ఇషాన్ కిషన్ అన్నాడు. న్యూజిలాండ్ సిరీస్ నుంచి తాము ఎంతో నేర్చుకున్నామని, ఆ ప్రదర్శన తమలో ఆత్మవిశ్వాసం నింపిందని ఇషాన్ కిషన్ అన్నాడు. 'పరుగులు సాధించడం బ్యాటర్లకు మంచి విషయం. గత సిరీస్ నుంచి మేం బాగా ఆడుతున్నాం. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచుల నుంచి మేం చాలా నేర్చుకున్నాం. ఆ సిరీస్‌తో మాలో ఆత్మవిశ్వాసం పెరిగింది' అని ఇషాన్ కిషన్ వివరించాడు.

### 'నా ఆట మీద ఎక్కువగా దృష్టి పెడుతున్నాను!'

గతంలో తాను జోక్స్‌తో ఎక్కువ కాలక్షేపం చేసేవాడినని.. ప్రస్తుతం తాను క్రికెట్‌కే ఎక్కువ సమయం కేటాయిస్తున్నానని ఇషాన్ కిషన్ అన్నాడు. 'నిజం చెప్పాలంటే నేను ఇప్పుడు మారిపోయిన మనిషినని అనుకుంటున్నాను. ఎందుకంటే నాకు జోకులంటే చాలా ఇష్టం. గతంలో నేను 24ఇ7 జోక్స్‌తో కాలక్షేపం చేసేవాడిని. కానీ ఇప్పుడు ఆ సమయాన్ని రెండు, మూడు గంటలకు తగ్గించాను. ప్రస్తుతం బ్యాటింగ్, నా వికెట్ కీపింగ్ మీదే ఎక్కువ దృష్టి పెడుతున్నాను. ఇది జట్టుకు, అలాగే నాకూ ప్రయోజనకరం. క్రికెట్ తర్వాతే ఏదైనా' అని కిషన్ పేర్కొన్నాడు.

# పొట్టి కప్‌లో తొలి సంచలనం

## ఆసీస్‌ను చిత్తు చేసిన జింబాబ్వే

**కొలంబో:** టీ20 ప్రపంచ కప్ 2026లో ఇంకా సంచలనం ఏదీ నమోదు కాలేదంటా.. అభిమానులు అనుకుంటున్న తరుణంలో బలమైన ఆసీస్‌కు షాక్ ఇచ్చింది జింబాబ్వే. ఐసీసీ టోర్నీల్లో ఆస్ట్రేలియాను ఓడించడమంటే సాధారణ విషయం కాదు. కానీ, బ్యాటింగ్, బౌలింగ్‌తోపాటు ఫీల్డింగ్‌లోనూ చురుగ్గా వ్యవహరించిన జింబాబ్వే సత్తా చూపించింది. కంగారూ జట్టును చిత్తు చేసింది. కొలంబో వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై జింబాబ్వే 23 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన జింబాబ్వే 20 ఓవర్లలో 169/2 స్కోరు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో ఆసీస్ 19.3 ఓవర్లలో 146 పరుగులకే పరిమితమైంది. మాట్ రెన్‌షా (65) హాఫ్ సెంచరీ చేసినా ఫలితం లేకుండా పోయింది. తన జట్టును గెలిపించలేకపోయాడు. రెన్‌షాతోపాటు గ్లెన్ మ్యాక్స్‌వెల్ (31), ట్రావిస్ హెడ్ (17) మినహా ఎవరూ రెండంకెల స్కోరు చేయలేదు. జింబాబ్వే బౌలర్ ముజర్బానీ (4/17) జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. అతడితోపాటు బ్రాడ్ ఇవాన్స్ 3.. మసకడ్జ, బర్ల్ చెరో వికెట్ తీశారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ముజర్బానీ నిలిచాడు.




### రాణించిన జింబాబ్వే బ్యాటర్లు

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వేకు ఓపెనర్లు బ్రియాన్ బెన్నెట్ (64), మరుమణి (35) తొలి వికెట్‌కు అర్ధశతక భాగస్వామ్యం నిర్మించారు. మరుమణి ఔటైనా.. రైయాన్ బర్ల్ (35), సికందర్ రజా (25)తో కలిసి బెన్నెట్ ఇన్నింగ్స్‌ను నడిపించాడు. హాఫ్ సెంచరీ సాధించి చివరి వరకూ క్రీజ్‌లో నిలిచాడు. దీంతో ఆసీస్ ఎదుట 170 పరుగులను లక్ష్యంగా ఉంచారు. ఆసీస్ బౌలర్లు స్టాయినిస్, గ్రీన్ ఒక్కో వికెట్ తీశారు. బౌలింగ్ చేస్తుండగా మరుమణి కొట్టిన బంతి స్టాయినిస్ చేతిని బలంగా తాకింది. దీంతో అతడు మైదానం వీడాడు. అయితే, లక్ష్య ఛేదన సమయంలో స్టాయినిస్ బ్యాటింగ్‌కు వచ్చినా పెద్దగా ప్రభావం చూపించలేకపోయాడు.

# కెనడాపై యూఏఈ విజయం

టీ20 ప్రపంచ కప్‌లో యూఏఈ తొలి విజయం నమోదు చేసింది. కెనడాపై ఐదు వికెట్ల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన కెనడా 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 150 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో యూఏఈ 19.4 ఓవర్లలో ఐదు వికెట్లను కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఆర్యాన్ష్ శర్మ (74), సోహైబ్ ఖాన్ (51) అర్ధశతకాలతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. కెనడా బౌలర్లలో బిన్ జాఫర్ 3, కలీమ్, జస్కరణ్ సింగ్ ఒక్కో వికెట్ తీశారు.





# భారీ నష్టాలతో ముగిసిన సూచీలు

## 25,500 దిగువకు నిఫ్టీ

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాలతో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, ఐటీ, మెటల్ స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలను పడేశాయి. సెన్సెక్స్ వెయ్యికి పైగా పాయింట్లు నష్టపోగా.. నిఫ్టీ 25,500 దిగువన ముగిసింది. మదుపర్ల సంపద రూ.7 లక్షల కోట్లు ఆవిరైంది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.472.50 లక్షల కోట్ల నుంచి రూ.465.50 లక్షల కోట్లకు క్షీణించింది. సెన్సెక్స్ ఉదయం 82,902.73 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,674.92) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 82,534.55 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1048.16 పాయింట్ల నష్టంతో 82,626.76 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 336.10 పాయింట్లు నష్టపోయి 25,471.10 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.66గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బీఐ మినహా మిగిలిన అన్ని స్టాక్స్ నష్టపోయాయి. హిందుస్థాన్ యూనిలీవర్, ఎటెర్నల్, టాటా స్టీల్, టైటాన్, టీసీఎస్ షేర్లు ప్రధానంగా నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 67 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4977 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.




# ట్రెండింగ్‌లోకి 'డొమైన్ నేమ్'..

## రూ.కోట్లు కురిపించిన పేర్లు..

వెబ్‌సైట్‌లను యాక్సెస్ చేయడానికి ఉపయోగించే డొమైన్ నేమ్ ఇప్పుడు ట్రెండింగ్‌గా మారింది. 30 ఏళ్ల క్రితం రూ.300 పెట్టుబడితో కొనుగోలు చేసిన ఒక డొమైన్ ఇప్పుడు రూ.634 కోట్లు పలికిందన్న వార్త సంచలనంగా మారింది. గతంలోనూ ఇలాంటి సందర్భాలు ఉన్నాయి. మలేసియాకు చెందిన వ్యాపారవేత్త అరిసాన్ ఇస్మాయిల్ 'ఎ×.ఏఐ' డొమైన్‌ను క్రిప్టో.కామ్ సీఈఓ 70 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేశారు. అంటే సుమారు రూ.634 కోట్లు. ఈ డీల్ ఏప్రిల్ 2025లోనే జరిగింది. అయితే దీనిని సూపర్ బౌల్ ఎల్ఎక్స్ (అమెరికన్ ఫుట్‌బాల్ గేమ్) సందర్భంగా రీలాంచ్ చేయడంతో తాజాగా ఈ ఒప్పందం వెలుగులోకి వచ్చింది. అయితే ఇస్మాయిల్ డొమైన్‌ను కొనుగోలు చేసిన విషయంలో భిన్నమైన వాదనలు వినిపిస్తున్నాయి. ఇస్మాయిల్ 1993లో 10 ఏళ్ల వయసులో ఉన్నప్పుడు రూ.300తో కొనుగోలు చేసినట్లు కొన్ని కథనాలు పేర్కొనగా, 2021లో డొమైన్ బ్రోకరేజ్ సైట్ ఎ×.ఏఐ నుంచి ఇస్మాయిల్ ఈ డొమైన్‌ను కొన్నట్టు మరికొన్ని కథనాలు రాసుకొచ్చాయి. అయితే అప్పుడు అతడు ఎంత మొత్తం వెచ్చించాడన్న దానిపై మాత్రం స్పష్టత లేదు. అంతకుముందు దాని యజమాని ఫ్యూచర్ మీడియా ఆర్కిటెక్ట్స్ అని, అది డొమైన్ నేమ్స్ హోల్డింగ్ కంపెనీ అని వెల్లడించాయి. గతంలోనూ పలు డొమైన్ నేమ్స్ భారీ ధర పలికాయి.



# ఏఐ సంస్థ ఆంథ్రోపిక్‌పై ఎలాన్ మస్క్ అక్కసు

'క్లాడ్ చాట్‌బాట్' సృష్టికర్త, అమెరికా కంపెనీ ఆంథ్రోపిక్ తన కొత్త ఏఐ టూల్ 'క్లాడ్ కోవర్క్ ఏజెంట్'ను ఆవిష్కరించిన విషయం తెలిసిందే. లీగల్, సేల్స్, మార్కెటింగ్, డేటా అనాలసిస్ వంటి రంగాల్లో ఆటోమేషన్ కోసం ఈ ప్లగ్‌ఇన్‌లు ఉపయోగపడనున్నాయి. ఈ నేపథ్యంలో తమ పరిశోధనలు, ఆవిష్కరణలు మరింత పెంచడానికి 30 బిలియన్ డాలర్ల నిధులు సమీకరించినట్లు ఆ సంస్థ వెల్లడించింది. ఈ క్రమంలో కంపెనీ మొత్తం విలువ 380 బిలియన్ డాలర్ల (సుమారు రూ.34 లక్షల కోట్లు)గా లెక్కగట్టినట్లు తెలిపింది. ఈ ప్రకటనపై ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ స్పందిస్తూ.. ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంథ్రోపిక్ ఏఐ శ్వేత జాతీయులు, ఆసియన్లు, చైనీయులు, పురుషులను ద్వేషిస్తోందంటూ పోస్ట్ చేశారు. ఈ దుష్ప్రవర్తనను ముందు సరిదిద్దుకోవాలని సూచించారు. ఆంథ్రోపిక్‌ను.. మిస్‌ఆంథ్రోపిక్‌గా (ఇతరులను ద్వేషించేదిగా) మారకుండా తప్పించేందుకు మీరు ఏమీ చేయలేరని దాని యాజమాన్యాన్ని విమర్శించారు. ఆంథ్రోపిక్ సంస్థ తీసుకువచ్చిన 'క్లాడ్ కోవర్క్' వల్ల మస్క్ నేతృత్వంలోని కృత్రిమ మేధ స్టార్టప్ ఎక్స్‌ఏఐ కూడా పలు మార్పులకు గురవుతోన్న సమయంలో ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అసోసియేటెడ్ ప్రెస్ నివేదిక ప్రకారం..ఆంథ్రోపిక్ సంస్థకు ఉన్న 380 బిలియన్ డాలర్ల వాల్యుయేషన్‌తో ఇది ఓపెన్‌ఏఐ, స్పేస్‌ఎక్స్‌లతో పాటు ప్రపంచంలోని అత్యంత విలువైన స్టార్టప్‌లలో ఒకటిగా నిలిచింది. ప్రముఖ పెట్టుబడి బ్యాంకు రినైసాన్స్ క్యాపిటల్.. ఆంథ్రోపిక్‌ను మూడో అత్యంత విలువైన ప్రైవేట్ సంస్థగా అభివర్ణించింది.

www.rajamudranews.com
అక్షర రాజముద్ర
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక

# వారణాసి' సైన్స్ ఫిక్షన్ మూవీనా? క్లారిటీ ఇచ్చిన రాజమౌళి

మహేశ్ బాబు హీరోగా తెరకెక్కిస్తున్న 'వారణాసి' సినిమా ఏ స్థాయిలో ఉంటుందన్నది ప్రేక్షకుల ఊహకే వదిలేశారు దర్శకుడు రాజమౌళి. తన సినిమాల కథలను ముందుగానే చెప్పే ఈ డైరెక్టర్.. ఈసారి భిన్నంగా టైటిల్ గ్లింప్స్‌తో ఆసక్తి రేకెత్తించిన సంగతి తెలిసిందే. ఆ వీడియో ఆధారంగా ఈ సినిమా జానర్‌ను ఒక్కొక్కరు ఒక్కోలా ఊహించుకున్నారు. మరోవైపు, ఆటోమేటిక్ వీల్‌ఛైర్‌లో విలన్ పాత్రధారి పృథ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్‌లుక్‌ని బట్టి ఇది సైన్స్ ఫిక్షన్ మూవీ అంటూ ప్రచారం జరిగింది. మరి, ఇది సై-ఫై (సైన్స్ ఫిక్షన్) మూవీనా? కాదా? అన్న ప్రశ్నకు స్వయంగా రాజమౌళినే సమాధానమిచ్చారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో క్లారిటీ ఇచ్చారు. 'వారణాసి' సైన్స్ ఫిక్షన్ ఫీల్ ఉన్నా.. ఇది ఆ జానర్ మూవీ కాదని, ఫాంటసీ- మైథలాజికల్ ఫిల్మ్ అని స్పష్టం చేశారు. "ఆర్‌ఆర్‌ఆర్" విజయం వల్ల ఒత్తిడి లేదు. కొత్త చిత్రం తెరకెక్కించేటప్పుడు.. గత సినిమాల ఫలితాన్ని దృష్టిలో పెట్టుకోను. రుద్ర పాత్రలో.. వృషభంపై మహేశ్ ఎంట్రీ 'వారణాసి'లో గ్రేటెస్ట్ సినిమాటిక్ మూమెంట్. ఓ దర్శకుడిగా ప్రేక్షకులకు ఎప్పుడూ కొత్త అనుభూతి ఇవ్వాలనుకుంటా. అది విజువల్స్ పరంగానే కాదు ఎమోషన్స్ పరంగానూ అని తెలిపారు.









# ప్రతి ప్రయాణం సవాళ్లతో కూడుకున్నది

## .. సమంత ఎమోషనల్ పోస్ట్

మయోసైటిస్ వంటి అనారోగ్య సమస్యల నుంచి కోలుకున్న సమంత, ఇప్పుడు తన కెరీర్‌పై పూర్తి ఫోకస్ పెట్టింది. ప్రస్తుతం ఆమె నటించిన 'సిటాడెల్: హనీ బన్నీ' వెబ్ సిరీస్ సక్సెస్ మూడ్‌లో ఉండగా, తన తదుపరి చిత్రం 'మా ఇంటి బంగారం' కోసం సిద్ధమవుతోంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె షేర్ చేసిన ఒక వీడియో నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది. సమంత షేర్ చేసిన వీడియోలో తన వ్యక్తిగత ఎదుగుదల, కష్టాలను ఎదుర్కొనే తీరును ప్రతిబింబించేలా వ్యాఖ్యలు చేసింది. "ప్రతి ప్రయాణం సవాళ్లతోనే మొదలవుతుంది. కానీ ఆ సవాళ్లను ఎదుర్కొన్నప్పుడే మనలో అసలైన దమ్ అనేది నిర్మించబడుతుంది. ధైర్యంగా ముందుకు సాగి, గమ్యాన్ని ముద్దాడాలనుకునే ప్రతి కలకు నా మద్దతు ఉంటుంది" అని రాసుకొచ్చింది. ఈ పోస్ట్ ద్వారా టీమ్ ఇండియా క్రీడాకారులకు తన ప్రోత్సాహాన్ని తెలియజేసింది. ఏ రంగంలోనైనా గెలవాలంటే శారీరక శక్తితో పాటు మానసిక స్థైర్యం కూడా చాలా అవసరమని ఆమె సందేశం ఇచ్చింది. సమంత మాటల్లోని గాంభీర్యం చూసి అభిమానులు "రియల్ లైఫ్ ఫైటర్" అంటూ కామెంట్లతో ముంచెత్తుతున్నారు. సమంత సొంత నిర్మాణ సంస్థ 'ట్రాలాలా మూవీస్' బ్యానర్‌పై వస్తున్న మొదటి చిత్రం 'మా ఇంటి బంగారం'. ఈ సినిమాలో ఆమె మునుపెన్నడూ చూడని ఒక కొత్త తరహా పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. ఈ సినిమాతో పాటు మరికొన్ని పాన్ ఇండియా ప్రాజెక్టులు కూడా చర్చల దశలో ఉన్నాయి. సామ్ పర్సనల్ లైఫ్ విషయానికొస్తే.. ఇటీవల రాజ్ నిడిమోరును రెండో పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. నిత్యం పలు ఈవెంట్స్, వెకేషన్స్ అంటూ భర్తతో ఫుల్ ఎంజాయ్ చేస్తోంది.

# ఫంకీ.. అక్కడక్కడా నవ్విస్తుందంతే!

**విష్వక్‌సేన్ వరుస సినిమాలతో అలరిస్తున్న విజయం దక్కి చాలా రోజులే అయింది. 'జాతి రత్నాలు'తో ఊహించని విజయాన్ని అందుకున్నారు దర్శకుడు కేవీ అనుదీప్. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన తాజా చిత్రమే 'ఫంకీ'. మరి ఈ మూవీ ఎలా ఉంది? ఎలాంటి వినోదాన్ని పంచింది?**

రివ్యూ

కోమల్ (విష్వక్‌సేన్) ఓ కొత్త దర్శకుడు. మంచి ప్రొడక్షన్స్ అనే నిర్మాణ సంస్థలో అవకాశం అందుకుని రూ.4 కోట్లలో పూర్తి చేస్తానని చెప్పి 'ఫంకీ' అనే సినిమాని మొదలు పెడతాడు. ఆ బడ్జెట్ కాస్త రూ.40 కోట్లకు చేరినా సినిమా పూర్తి కాదు. దాంతో మంచి నిర్మాత (నరేశ్) ఒత్తిడికి గురై ఆస్పత్రిలో చేరాల్సి వస్తుంది. అది తెలుసుకున్న నిర్మాత కుమార్తె చిత్ర (కయాదు లోహార్) సినిమా బాధ్యతల్ని తీసుకుంటుంది. బడ్జెట్ పెరగకుండా దర్శకుడితో మూవీ చేయిస్తానని చెప్పి, రంగంలోకి దిగుతుంది. మరి అనుకున్న బడ్జెట్‌లోనే కోమల్‌తో సినిమాని పూర్తి చేయించిందా?అది పూర్తయ్యేలోపు ఆ ఇద్దరి మధ్య ఏం జరిగింది? తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవాల్సిందే.

### ఎలా ఉందంటే..

కథ కంటే ఇందులో నవ్వులే కీలకమని నిర్మాత నాగవంశీ ముందే ప్రేక్షకుల్ని సిద్ధం చేశారు. ఆయన చెప్పినట్టే అనుదీప్ మార్క్ పాత్రలు, సంభాషణలు ఈ సినిమాకి కీలకం. అయితే సినిమాకి కథ కూడా అవసరమే అనే విషయాన్ని 'ఫంకీ' అడుగడుగునా గుర్తు చేస్తుంది. సరైన కథంటూ లేకపోతే మిగతా హంగులు ఎన్ని ఉన్నా అవేవీ పెద్దగా ప్రభావం చూపించవని ఈ సినిమా మరోమారు నిరూపిస్తుంది. 'జాతిరత్నాలు'తో తెలుగు ప్రేక్షకులకు ఓ కొత్త రకమైన హాస్యాన్ని పరిచయం చేశారు అనుదీప్. అమాయకత్వం నిండిన పాత్రలు చేసే అల్లరి, ఆ పాత్రలు మాట్లాడుకునే విధానం నుంచి పండిన హాస్యం ప్రేక్షకులకు గమ్మత్తుగా అనిపించింది. అప్పట్నుంచి అనుదీప్ ప్రతి సినిమానీ అదే పంథాలో తెరకెక్కిస్తున్నారు. 'ఫంకీ'లో కొన్ని సంభాషణలు మినహా మిగతావేవీ సరైన ప్రభావం చూపించవు. కథ కూడా సినిమా రంగంతో




ముడిపడింది కావడంతో, సంభాషణలు సినీ పరిశ్రమ వాతావరణం గురించి అవగాహన ఉన్నవాళ్లకు అర్థమవుతాయే తప్ప సామాన్య ప్రేక్షకులకు పెద్దగా కిక్ ఇవ్వవు. అతిథి పాత్రలు ఇందులో చాలానే ఉన్నాయి. అయితే, ఒకట్రెండు మినహా మిగిలివన్నీ కూడా బలవంతంగానే అనిపిస్తాయి తప్ప, పెద్దగా కథకు అవసరం అన్నట్టుగా అనిపించవు. సినిమాల్లో భావోద్వేగాలు ప్రధానం. అలాంటి సినిమాని తెరకెక్కించే దర్శకుడిని భావోద్వేగాలు, బంధుత్వాల గురించి అసలేమీ తెలియనివాడిలా చూపించడం కూడా అంతగా కుదరలేదు. కథానాయిక పాత్ర సినిమాలో కీలకం. చాలా సన్నివేశాల్లో ఆమె కనిపిస్తూ, అందంతో కట్టిపడేస్తుంది. కానీ ఆ పాత్ర మాత్రం కథపై పెద్దగా ప్రభావమే చూపించదు. నరేశ్, సంపత్‌రాజ్... ఇలా మరికొన్ని పాత్రలు మినహా మిగిలిన వారికి పెద్దగా ప్రాధాన్యం లేదు. అనుదీప్ బలం ఆయన మార్క్ సంభాషణలే. ఇందులోనూ అవే పనిచేశాయి. ఇందులోనూ ఓ కథ ఉందని అప్పుడప్పుడూ అనిపించినా, ఆ వెంటనే ఆగిపోయిన సినిమాలా కథ కూడా అక్కడే ఉంటుంది తప్ప ఎంతకీ ముందుకు సాగదు. పతాక సన్నివేశాల్లో నాయకానాయికలు ఒకరికొకరు ప్రేమని వ్యక్తం చేసుకోవడం, కథానాయకుడికీ, తల్లికీ మధ్య తీర్చిదిద్దిన భావోద్వేగాలు సినిమాకి కీలకం. అయితే ఆ కీలకమైన ఎపిసోడ్‌లో కూడా పెద్దగా మేజిక్ కనిపించలేదు. దాంతో అనుదీప్ మార్క్ పంచ్‌లు, కొన్ని సెటైర్లతో కాలక్షేపం చేయించడానికి పరిమితమైంది ఈ చిత్రం.

### ఎవరెలా చేశారంటే..

విష్వక్‌సేన్ తన పాత్రని బాగా అర్థం చేసుకుని అందులో ఒదిగిపోయే ప్రయత్నం చేశారు. అనుదీప్ మార్క్ సంభాషణల్ని ఆయన పలికిన విధానం కూడా బాగుంది. సినిమాలో ఒక్కోచోట బొద్దుగా, మరోచోట సన్నగా కనిపించారు. కథానాయిక కయాదు లోహార్ చిత్ర పాత్రలో అందంగా కనిపించింది. నరేశ్, సంపత్‌రాజ్ మినహా మిగిలిన పాత్రలకు పెద్దగా ప్రాధాన్యం దక్కలేదు. భీమ్స్ స్వరపరిచిన పాటలు బాగున్నాయి. చిత్రీకరణ కూడా మెప్పిస్తుంది. విజువల్స్ నాణ్యంగా ఉన్నాయి. అనుదీప్ ఇదివరకు తీసిన 'జాతిరత్నాలు' ఒక ప్రత్యేకమైన చిత్రంగా నిలిచింది. అలాంటి మేజిక్‌లు ప్రతిసారీ సాధ్యం కాదు. కానీ, అనుదీప్ మాత్రం మళ్లీ మళ్లీ అలాంటి కామెడీతోనే సినిమా చేయడానికి ప్రయత్నిస్తున్నట్టు అనిపిస్తుంది. పరిమితులతో సినిమాని నిర్మించినట్టు చాలా సన్నివేశాలు చాటుతాయి.

# ఓటీటీలో కాదు.. నేరుగా థియేటర్లకే

## మార్చి 6న సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని విడుదల

నటుడు శివాజీ వరుస చిత్రాలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన స్వీయ నిర్మాణంలో శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందిన తాజా చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' విడుదల విషయంలో ఆసక్తికర మలుపు చోటుచేసుకుంది. మొదట ఈ సినిమాను నేరుగా ఓటీటీలో విడుదల చేయాలని నిర్ణయించిన చిత్రబృందం, చివరి నిమిషంలో థియేట్రికల్ రిలీజ్ వైపు మళ్లింది. ఈ చిత్రంలో శివాజీకి జోడీగా సీనియర్ నటి లయ నటించారు. ప్రారంభంగా ఈ సినిమానుఈటీవీ విన్ వేదికగా ఫిబ్రవరి 12 నుంచే స్ట్రీమింగ్ చేయనున్నట్లు ప్రకటించారు. అందుకు అనుగుణంగా ప్రమోషన్లు కూడా నిర్వహించారు. అయితే ట్రైలర్‌కు వచ్చిన స్పందన, ప్రేక్షకుల ఆసక్తి దృష్ట్యా చిన్న తెరపై కాకుండా ముందుగా వెండితెరపైకి తీసుకురావాలనే నిర్ణయానికి మేకర్స్ వచ్చారు. దీంతో ఇప్పుడు ఈ చిత్రాన్ని మార్చి 6న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. 'వచ్చే నెల 6న థియేటర్స్‌లో కలుద్దాం' అంటూ శివాజీ సోషల్ మీడియాలో పోస్టు చేయడం ద్వారా ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ప్రేక్షకుల డిమాండ్ మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది. ఇక ఈ సినిమాకు సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహించగా, రోహన్, ప్రిన్స్, అలీ, ధనరాజ్, ఇమ్మాన్యుయేల్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. సంగీతాన్ని రంజిన్ రాజ్ అందించారు. నటుడు, నిర్మాత బండ్ల గణెశ్‌ష్ ప్రత్యేకంగా 'పాయా పాయా' పాటను రూపొందించడం ఈ చిత్రానికి మరింత హైలైట్‌గా నిలిచింది. మొదట ఓటీటీ రిలీజ్‌గా ఎ÷-లాన్ చేసిన ఈ సినిమా, ఇప్పుడు థియేట్రికల్ రిలీజ్‌తో బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి. ప్రేక్షకుల్లో ఇప్పటికే మంచి ఆసక్తి నెలకొనడంతో ఈ ట్విస్ట్ సినిమాపై మరింత హైప్ తీసుకొచ్చిందని చెప్పాలి.







# ఓటీటీలోనూ మనశంకర వరప్రసాద్ గారు దూకుడు

చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన 'మన శంకరవరప్రసాద్ గారు' థియేటర్‌లలో సందడి చేసి రికార్డులు సృష్టించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ సినిమా ఓటీటీలోనూ హవా చూపిస్తోంది. సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ చిత్రం నెల రోజుల తర్వాత ఫిబ్రవరి 11న జీ5 వేదికగా స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చింది. అక్కడ కూడా ఒక్క రోజులోనే రికార్డును సృష్టించింది. ఏకంగా 24 గంటల్లో 200 మిలియన్ల మినిట్స్‌ను సొంతం చేసుకుంది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో ఇది ఓ కొత్త రికార్డ్ అని సంస్థ జి5 సంస్థ వెల్లడించింది. థియేటర్‌లోనే కాదు.. ఓటీటీలోనూ మరిన్ని రికార్డులు తన ఖాతాలో వేసుకోవడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా రూ.375 కోట్లు వసూలు చేసి చిరు కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల లిస్ట్‌లో చేరింది. ఈ విజయంపై చిరంజీవి గతంలో మాట్లాడారు. 'వెండితెర మీద నన్ను చూడగానే మీరు వేసే విజిల్స్, చప్పట్లే నన్ను నడిపించే శక్తి. రికార్డులు వస్తుంటాయి.. పోతుంటాయి.. కానీ, మీరు నాపై కురిపించే ప్రేమ మాత్రం శాశ్వతం' అని అన్నారు. నయనతార హీరోయిన్‌గా కనిపించిన ఈ చిత్రంలో వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించి నవ్వులు పూయించారు.

# తమ్ముడి హల్దీ వేడుకను మిస్ అయ్యా

## ఇన్‌స్టాలో అల్లు అర్జున్ పోస్ట్



అల్లు అర్జున్ తమ్ముడు, టాలీవుడ్ హీరో అల్లు శిరీష్ త్వరలోనే ఒక ఇంటివాడు కాబోతున్న విషయం తెలిసిందే. గత కొద్దిరోజులుగా అల్లు వారి ఇంట్లో పెళ్లి సందడి మొదలవ్వగా, తాజాగా జరిగిన శిరీష్ హల్దీ వేడుక సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. అయితే తన తమ్ముడి జీవితంలోని ఈ ముఖ్యమైన ఘట్టానికి అన్న అల్లు అర్జున్ హాజరుకాలేకపోయాడు. ప్రస్తుతం అట్లీ సినిమా షూటింగ్ పనుల్లో దేశం వెలుపల బిజీగా ఉండటం వల్లే బన్నీ ఈ వేడుకకు దూరంగా ఉండాల్సి వచ్చిందని తెలుస్తోంది. ఈ క్రమంలోనే అల్లు అర్జున్ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక ఎమోషనల్ పోస్ట్ షేర్ చేశారు. తమ్ముడి హల్దీ ఫోటోను పోస్ట్ చేస్తూ.. 'ఐ మిస్డ్ బీయింగ్ హియర్' అంటూ తన ఆవేదనను వ్యక్తపరిచారు. శిరీష్ తన చిరకాల స్నేహితురాలు నయనికాను వివాహం చేసుకుంటున్న నేపథ్యంలో, ఈ జంటకు బన్నీ తన ప్రేమపూర్వక ఆశీస్సులు అందజేశారు. బన్నీ లేకపోయినా ఆయన భార్య స్నేహ రెడ్డి, పవన్ కళ్యాణ్ భార్య అన్నా లెజినోవా, రామ్ చరణ్ సతీమణి ఉపాసన తదితరులు ఈ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. హల్దీ వేడుకను మిస్ అయినప్పటికీ, త్వరలో జరగబోయే గ్రాండ్ వెడ్డింగ్‌కు మాత్రం అల్లు అర్జున్ తప్పకుండా హాజరవుతారని కుటుంబ వర్గాలు చెబుతున్నాయి.

Printed, Published and Owned by RAVU RAJITHA, Printed at KAKATHIYA PRINTERS, LN Colony, Uppal IDA, Uppal. Editor: RAVU NAGI REDDY. RAJAMUDRA PUBLICATIONS, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, RNI NO : TELTEL/2024/86684, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com